# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI

కామారెడ్డి | శుక్రవారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 237 | జూన్ 28, 2024 | వెల: రూ.3/-


## జూలై 4న కేబినెట్ విస్తరణ



- ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను కలుస్తూనే.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో మార్పులు చేర్పులపై అధిష్టానంతో చర్చ
- తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ వేగవంతమైంది
- అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం
- దీంతో మంత్రి పదవుల కోసం సీనియర్లు ప్రయత్నాలు ముమ్మరం

హైదరాబాద్

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైందా అంటే అవుననే అంటున్నారు కాంగ్రెస్ నేతలు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను కలుస్తూనే.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో మార్పులు చేర్పులపై అధిష్టానంతో చర్చిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి నూతన టీపీసీసీ అధ్యక్షుడి ఎంపిక, రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణపై చర్చించినట్లు తెలుస్తోంది. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ వేగవంతమైంది. రాష్ట్రంలో 18 మంది మంత్రులకు అవకాశం ఉండగా ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డితోపాటు 11 మంది



## ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది

- సీఎం పదవి అనేది పెద్ద విషయం కాదు
- బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్
- 'తెలంగాణ సాధించేనాటికి మనది సమైక్యపాలనలో దిక్కు మొక్కు లేని పరిస్థితి
- సాగునీరు తాగునీరు కరెంటు వంటి అనేక కీలక వసతులను కల్పించుకున్నాం. తీర్చిదిద్దుకున్నాం
- పదేండ్ల అనతికాలంలోనే తెలంగాణలో అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నాం

## ఆ పనిచేస్తే సహించేది లేదు



- ప్రజాస్వామ్యాన్ని కించపరిచే ప్రతి ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి
- దేశ ఖ్యాతిని దిగజార్చేలా ఎవరూ వ్యవహరించకూడదు
- గత పదేళ్లలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చింది
- ప్రస్తుతం మరో కీలక నిర్ణయం తీసుకోబోతున్నాం
- 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత ఆరోగ్య సేవలు అందిస్తాం
- రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

## దూకుడు... ప్లస్సా... మైనస్సా



- దూకుడు రాజకీయాలు కొన్నిసార్లు ప్రత్యర్థుల మైండ్ బ్లాంక్ చేస్తాయి
- సీఎం రేవంత్ రెడ్డి అంటే ఓ దూకుడు స్వభావం ఉన్న రాజకీయ నేత
- ఆ స్వభావమే రేవంత్ రెడ్డిని సీఎం పీఠం ఎక్కించింది
- పతిపక్షంలో ఉన్న దూకుడు స్వభావమే ఇప్పుడు రేవంత్ రెడ్డిని దెబ్బ తీస్తోందా అంటే అవుననే చెప్పాలి

హైదరాబాద్

దూకుడు కొన్నిసార్లు సక్సెస్ ఫార్ములా అవుతుంది. మరికొన్ని సార్లు పెద్ద దెబ్బే తగిలేలా చేస్తోంది. రాజకీయ రంగంలో కూడా అంతే. దూకుడు రాజకీయాలు కొన్నిసార్లు ప్రత్యర్థుల మైండ్ బ్లాంక్ చేస్తాయి. కొన్ని సార్లు ఆ దూకుడు నిర్ణయాలే ప్రత్యర్థులకు అస్త్రాలుగా మారతాయి. ఇక తెలంగాణ పాలిటిక్స్ విషయాలకు వస్తే.. సీఎం రేవంత్ రెడ్డి అంటే ఓ దూకుడు స్వభావం ఉన్న రాజకీయ నేత. ఆ స్వభావమే రేవంత్ రెడ్డిని సీఎం పీఠం ఎక్కించింది.ప్రతిపక్షంలో ఏ పార్టీ అయినా, లేదా పొలిటికల్ లీడర్ అయినా దూకుడుగా ప్రభుత్వం మీదకి వెళ్లడం వల్లే ప్రజల్లో ఓ ఇమేజ్ బిల్డ్ అవుతుంది. కాని అధికారం పక్షంలో ఉన్న వారికి మాత్రం చట్టం, నిబంధనలు, ప్రజల మూడ్ వంటివి ఆ దూకుడుకు ప్రతిబంధకాలు. ఆచి తూచి నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి అధికారంలో ఉన్న వారిది. అయితే ప్రతిపక్షంలో చేసినట్లే ఇప్పుడు పాలనాపరంగాను, రాజకీయంగాను చేస్తే మాత్రం ఎదురు దెబ్బలు తప్పవు. ప్రతిపక్షంలో ఉన్న దూకుడు స్వభావమే ఇప్పుడు రేవంత్ రెడ్డిని దెబ్బ తీస్తోందా అంటే అవుననే చెప్పాలి. అందుకు రెండు ఉదాహరణలు చెప్పుకోవచ్చు. ఒకటి పాలన పరమైనది, అయితే



## రష్యాలో పట్టాలు తప్పిన రైలు..

- నదిలో పడ్డ బోగీలు..
- 70 మంది ప్రయాణికులకు గాయాలు
- కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్
- పలువురి పరిస్థితి సీరియస్ గా ఉందన్న వైద్యులు



## ముఖ్యమంత్రి కావాలనే నా ఆకాంక్ష నెరవేరింది

- కేసీఆర్‌ను గద్దె దించాలనే జీవిత లక్ష్యం నెరవేరిందన్న సీఎం
- ఇక తన ముందు ఉన్నది... తెలంగాణ పునర్నిర్మాణమేనని వ్యాఖ్య
- పీసీసీ పదవీ కాలం ముగిసిందన్న రేవంత్ రెడ్డి
- ఎవరికి బాధ్యతలు అప్పగించినా కలిసి పని చేస్తానని స్పష్టీకరణ
- తన హయాంలోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న సీఎం
- ఒంటె పెదాల కోసం కాసుక్కూచున్న గుంట నక్కలు..
- ఎట్టకేలకు జీవన్‌రెడ్డి అంశంపై పెదవి విప్పిన రేవంత్‌రెడ్డి
- జీవన్‌రెడ్డి మనస్తాపం చెందడంలో అర్థం ఉందన్న రేవంత్‌రెడ్డి
- శ్రీధర్‌బాబు చొరవతో సమస్య పరిష్కారమైందని కితాబు
- ఫిరాయింపులకు పునాది వేసిందే కేసీఆర్ అని ఆగ్రహం

## సగం మందికే పెట్టుబడి






- మారుతున్న రైతు భరోసా రూల్స్...
- గత ప్రభుత్వంలా కాకుండా ఈసారి అర్హులకే రైతుభరోసా కింద పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ అందించింది.
- రైతుభరోసా అందించేందుకు ప్రభుత్వం గ్రామాల వారీగా సాగుభూమి వివరాలు సేకరిస్తోంది

హైదరాబాద్

రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే ఖరీఫ్ సాగు మొదలైంది. పెట్టుబడి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలా కాకుండా ఈసారి అర్హులకే రైతుభరోసా కింద పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈమేరకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు..ప్రభుత్వం ప్రవేశపెట్టే

# పాఠశాలకు వాటర్ ఫిల్టర్ ను బహూకరించిన ఎంపిటిసి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 27): నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం ఇరట్వాన్ పల్లి గ్రామంలో గల పాఠశాలకు స్థానిక ఎంపీటీసీ మల్లేష్ గురువారం తన సొంత ఖర్చుతో విద్యార్థులకు త్రాగునీటి కోసం పాఠశాలలో వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేయించారు.

పాఠశాలకు విద్యార్థులకు త్రాగునీరు ఫిల్టర్ ను అందించిన ఎంపిటిసి మల్లేష్ యాదవ్ ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి కేశ మౌని లింగమ్మ, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య ఉపాధ్యాయులు రాము, మరియు గ్రామ మాజీ సర్పంచ్ లింగమయ్య, పాఠశాల మాజీ చైర్మన్ సురేష్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పూర్య నాయక్ ,గ్రామ పెద్దలు రాములు, గ్రామ యువకులు రమేష్ శ్రీశైలం, నారయ్య, తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,27 : కోరుట్ల ట్టణంలో ఉదయం పూట జరిగే పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి గురువారం పర్యవేక్షించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రతి రోజు చెత్త సేకరణ, మురికి కాలువలను శుభ్రం చేయడం గురించి జవాన్లకు, ఆటో డ్రైవర్లకు కమిషనర్ పలు సూచనలు చేశారు. వర్షాకాలం దృష్ట్యా అంటు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతితో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ పాల్గొన్నారు.

# కల్హేర్ మండల సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 27: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కల్హేర్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న గౌరవ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ప్రతి ఒక శాఖ అధికారులను నిబద్ధతో పని చేయాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు.

ఇక నుండి ఆకస్మిక తనిఖీ లు ఉంటాయి అని విధుల్లో జాగ్రత్త గా పని చేసుకోవాలని అన్నారు.ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయకూడదని వసూలు చేసినట్టు తెలిస్తే సహించబోమని అన్నారు .ఎవరైనా భూములు కబ్జా చేసేతే వారిని ఎట్టి పరిస్థితిలో వదలను అని అన్నారు. ప్రభుత్వ భూమి ని రికార్డులు తారుమారు చేసి ఎవరెవరో పేర్ల మీద ధరణి లో ఎక్కించారని వాటి పై తక్షణవే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . అనంతరం పదవీకాలం పూర్తయిన ఎంపీపీ జడ్పీటీసీ ఎంపీటీసీ లను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు జడ్పీటీసీ నర్సింహారెడ్డి.ఎంపీపీ గుండ్రపు సుశీల.ఇంచార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు. జిల్లా కో ఆప్షన్ అలీ.వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి.ఎమ్ ఆర్ ఓ వెంకటేశ్వర రావు. ఎమ్ ఈ ఓ శంకర్ మరియు ఎంపీటీసీ పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మంత్రి పదవి ఇవ్వాలి.

## – కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మోపతయ్య.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 27):నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయం కోసం నిరంతరం కృషి చేసిన డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ మోపత్తయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కొన్నేళ్లపాటు అధికారానికి దూరవ్మైన, నల్లమల ప్రాంతంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిసన్తూ గత అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల పైగా ఎమ్మెల్యేగా గెలుపొందిన వంశీకృష్ణ పార్లమెంట్ ఎన్నికల్లో తన వంతు కృషి చేస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహిసన్తూ అచ్చంపేట నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ అందించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఆయన కోరారు.

# మెగా డీఎస్సీ నిర్వహించాలి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 27): తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా చొరవ తీసుకొని గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టులను పెంచి నిరుద్యోగ యువతీ యువకులను ఆదుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు .ఉద్యోగ నియామకాలపై జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తానన్న రెండు లక్షల ఉద్యోగాలను సంబంధించిన విధివిధానాలను ప్రకటించాలని కోరారు మెగా డీఎస్సీ ప్రకటించడంతోపాటు 25వేల డీఎస్సీ పోస్టులను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టులని పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తానన్న 4వేల రూపాయలు నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు ఉద్యోగ నియమాల విషయంలో గత ప్రభుత్వ విధానాల వల్ల నష్టపోయిన నిరుద్యోగ యువతీ యువకులకు కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని చూపెట్టాలని కోరారు రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది యువతీ యువకులు ఉన్నత విద్య వంతులు ఉన్న సరైన విద్య ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు గుర్తు చేశారు వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవాలని వారు కోరారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 27: జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్రాహుల్ రాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం చిల్పిచేడు మండల తాసిల్దార్ కార్యాలయాన్ని తహసీల్దారుతో ధరణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని కలెక్టర్ పరిశీలించి పరిష్కరించేందుకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ మేరకు మండల తహసిల్దార్లు రోజువారీగా విభజించుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు. అదనపు సమయం కేటాయించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముసాదిక్ డిప్యూటీ తాసిల్దార్ సింధుజ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 27: గురువారం చిలిపిచేడు మండలంలో అగ్రో రైతు సేవా కేంద్రం ఎరువుల దుకాణాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్లు మరియు గోదాంలోని ఎరువుల నిలువలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నావని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా యూరియా 10168 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 704 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 4417 మెట్రిక్ టన్నులు, పొటాష్ 373 మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్ఫేట్ 285 మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 15947 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు.ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు.

ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు, అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు నిర్దేశించిన రుణాల లక్ష్యాలను చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: బ్యాంకర్లు ప్రజలకు అందించే రుణాల్లో నిర్దేశించబడిన లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో 2023-24 ఆర్థిక సవత్సరంలో జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి , డి ఎల్ ఆర్ సి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ స%శీ%దర్భంగా ఆమె 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2024 మార్చి 31 ముగింపు నాటికి జిల్లా వార్షిక రుణ ప్రణాళిక పై బ్యాంకర్ల తో సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పి.ఎం.ఈ.జి.పి కింద యూనిట్ లు స్థాపించడానికి అర్హులైన వారికి రుణాలు అందించాలని ఆదేశించారు.గత సంవత్సరం పె%శీ%డింగ్ లో ఉన్న దరఖాస్తులను బ్యాంకర్ లు మంజూరు చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎస్. హెచ్.జి మహిళా సంఘాల సభ్యులకు వ్యక్తిగత,గ్రూప్ ద్వారా వివిధ కార్యకలాపాలకు బ్యాంక్ ల ద్వారా రుణం మంజూరు చేయాలని కోరారు. జిల్లాకు నిర్ణయించిన ఆయా కార్యక్రమాల లక్ష్యం ప్రకారం రుణం మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో బ్యాంకర్లు, జిల్లా అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేసి జిల్లా అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. వ్యవసాయ,ప్రాధాన్యత రంగాలకు ప్రాధాన్యత నివ్వాలని ఆమె సూచించారు. అనంతరం 3268.21 కోట్ల అంచనాతో రూపొందించిన 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. అయితే గత ఆర్థిక సంవత్సరంలో 23-24 గాను రూపాయలు 1863.95 కోట్లు రుణ మంజూరు చేయడం జరిగిందని, ఇందులో అగ్రికల్చర్ కోసం 1451.57,మరియు ఎం ఎస్ ఎం ఈ రంగానికి గాను 125.79. మంజూరు చేయడం జరిగిందని, అలాగే ఈ సంవత్సరం 24-25 కు గాను 3268.21 కోట్లు ఇందులో 2768.33 అగ్రికల్చర్ కు మరియు 252.16 కోట్లు ఎం ఎస్ ఎం ఈ రంగానికి కేటాయిస్తూ జిల్లా రుణ ప్రణాళిక 24-25 ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అర్ బి ఐ ప్రతినిధి గోమతి, నాబార్డు నుండి శ్రీ షణ్ముఖ చారీ, లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డి ఆర్ డి ఓ రాజేశ్వరి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఎస్ బి ఐ ఏ జి ఎం శ్రీ అనిల్ కుమార్, డీ సీ సీ బీ సీ ఈ ఓ లక్ష్మయ్య, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు


# కోరుట్ల లయన్స్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,27 : కోరుట్ల పట్టణంలోని జిజిఆర్ ఫంక్షన్ హాల్ లో బుధవారం సాయంత్రం లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, కోరుట్ల కోటి నవ దుర్గ క్లబ్ ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ నూతన క్లబ్ అధ్యక్షులుగా లయన్ కుందారపు మహేందర్, సెక్రటరీగా లయన్ శ్రీగద్దె నరేంద్ర, ట్రెసరర్ గా లయన్ కొమ్ముల జగపతి రెడ్డి, మహిళా క్లబ్ అధ్యక్షురాలిగా లయన్ పోతని శ్రీలత, సెక్రెటరీగా లయన్ పొలాస గీతారాణి, ట్రెసరర్ గా లయన్ మంచాల రోజా రమణిలు ప్రమాణ స్వీకారం చేశారు. వీరి చేత ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా మాజీ గవర్నర్ లయన్ చిదుర సురేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి మాజీ గవర్నర్ లయన్ డాక్టర్ రేకుల విజయ, జిల్లా నాయకులు డిసిఎస్ లయన్ వాలేటి శ్రీనివాస్ రావు, డిసిజెఎస్ లయన్ జయప్రకాష్ చావ్డ, జిఈటి లయన్ సేగంటి నరేష్,. ఎల్సిఐఎఫ్ గొండి వెంకటరమణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ప్రస్తుత రెండు క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు లయన్ వనపర్తి చంద్ర మోహన్, లయన్ రమ్య, లయన్ కుందారపు మహేందర్, లయన్ ప్రేమలత, ట్రెసరర్లు కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్, లయన్ రాధిక, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ గంద్ర దిలీప్ రావు, నూతన రీజియన్ చైర్మన్ లయన్ పోతని ప్రవీణ్ కుమార్, ప్రస్తుత జోన్ చైర్మన్ లయన్ అల్లాడి శోభ, నూతన జోన్ చైర్మన్ లయన్ ఆడేపు కమల క్లబ్ జిల్లా నాయకులు మాజీ రీజియన్ చైర్మన్లు లయన్ గుంటుక చంద్ర ప్రకాష్, లయన్ అల్లాడి ప్రవీణ్ కుమార్, లయన్ ఆడేపు మధు, లయన్ చాప కిషోర్, హంగర్ రిలీఫ్ జిల్లా కోర్ టీం మెంబర్ లయన్ ఎలిమిల్ల ఉషాకిరణ్, లయన్ వడ్డేపల్లి శ్రీనివాసన్, మాజీ జోన్ చైర్మన్లు గుంటుక సురేష్ బాబు, లయన్ చాప వందన, మాజీ ప్రెసిడెంట్ లు లయన్ డాక్టర్ అనూప్ రావ్, లయన్ అన్నం అనిల్, లయన్ గంద్ర అజయేందర్ రావ్, లయన్ గుంటుక కవిత,మాజీ సెక్రటరీ లు లయన్ ఎక్కల్ దేవి సుధాకర్, కటుకం శంకర్, గుంటుక మహేష్, ఏలేటి లక్ష్మారెడ్డి, పుప్పాల ప్రభాకర్, కనపర్తి శ్రీనివాస్, ఎలిమిల్ల రామ్ నారాయణ, జక్కని ధనుంజయ్, చౌకీ రమేష్ , తుమ్మన పెల్లి సత్యనారయణ, పడాల నారాయణ గౌడ్, బీమనతి రాధా కిషన్, బండి మురళి, బండి మహదేవ్, కొమ్ముల జీవన్ రెడ్డి, పిడుగు గుణాకార్ రెడ్డి, మండలోజు రవీందర్, పోల రఘు నందన్ , కొత్త విద్యా సాగర్, ఇల్లెందుల వెంకటరాములు, ఆడేపు వెంకటేశం, కోనేటి వెంకటేష్, పొలాస రవీందర్, లయన్ డాక్టర్లు డా.గంద్ర కేశవ్ అన్వేష్, డా.భోగ శంకర్, డా.పెండ్యాల రమేష్, డా.ముక్క ఇంద్రనీల్, డా.ఒడ్నాల నరేష్, గంద్ర రాధిక, గుంటుక వందన, గాజెంగి భారతి, కొమ్ముల నవ్య లియో క్లబ్ జిల్లా నాయకులు గుంటుక రవిరాజ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అధికారులు డబ్బులు తీసుకుంటే సహించేది లేదు: ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 27: ంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ఆయా మండలాల్లో గల ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందే లబ్ధిదారుల వద్ద అధికారులు సిబ్బంది డబ్బులు తీసుకుంటే సహించేది లేదని వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే సంజీవరెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక క్యాంప్ ఆఫీసులో ఆయన మాట్లాడుతూ. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. ఆఫీసులో వందల సంఖ్యలో విద్యార్థుల. కుల. ఆదాయ. బర్త్ సర్టిఫికెట్. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట ఇవన్నీ దరఖాస్తులు పెండింగ్లో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. వెరిఫికేషన్ చేసి వెంటనే సర్టిఫికెట్ జారి చెయ్యాలని అన్నారు

# పాఠ్య పుస్తకాలను దుకాణాల్లో విక్రయించిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 27): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో బుధవారం రాత్రి పట్టణానికి చెందిన కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పాఠ్యపుస్తకాలను పాత ఇనుప దుకాణాలలో విక్రయించి వెళ్లారని ఈ విషయంపై విక్రయించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గురువారం ఏబీవీపీ నాయకులు మండల విద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. విచారణ జరిపించి పాత సినిమా దుకాణం యజవానిపై చర్య తీసుకుని దుకాణాన్ని ముగించాలని వారు వినతిపత్రం కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ కార్యదర్శి శాంతన్, ఓంకార్, పవన్ తదితరులు ఉన్నారు.

# భూ వివాదంలో రైతు దారుణ హత్య.

- మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో ఘటన.
- గత ఐదు సంవత్సరాలుగా ఇరు కుటుంబాలకు భూతగాదా ఉంది.
- త్వరలోనే హత్య కేసు చేదిస్తాం.
- తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి.





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 27: చిన్నపాటి భూతగాదాలు దారుణ హత్యకు దారితీసింది. కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఓ రైతును అతి దారుణంగా తలపై బండరా ఎత్తివేసి దారుణ హత్య చేశారు. పోలీసులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన రాగుల అశోక్ ప్రతిరోజు వలె తన వ్యవసాయ పొలం వద్దకు గురువారం ఉదయం వెళ్ళాడు. పక్కనే కాపు కాసిన చేపూరి రమేష్ వారి కుటుంబం అందరూ కలిసి రాగుల అశోక్ ను పట్టుకొని కోళ్ల ఫారం వద్ద కట్టెలతో రాళ్లతో కొట్టి అతి దారుణంగా హత్య చేయడం జరిగిందని వారు తెలిపారు. కోళ్ల ఫారం లో నుండి వ్యవసాయ పొలం నుండి కింది మడిలోకి గుంజుకొచ్చి ఒడ్డు పక్కనే నుకేసి అక్కడే ఉన్న ఓ పెద్ద బండరాయితో అతికిరాతికంగా యువరైతు రాగుల అశోకుని దారుణంగా హత్య చేసి పారిపోయినట్లు తెలిపారు. కోళ్లకు దానవేస్తుండగా వెనక నుండి వచ్చిన నలుగురు పట్టుకొని దారుణ హత్య చేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, అక్కడికి చేరుకొని కన్నీరు ఉన్నరయ్యారు. విషయం తెలుసుకున్న రామాయంపేట సీఐ వెంకటరాజు గౌడ్, ఎస్ఎల్ లు రంజిత్, శ్రీనివాస్ రెడ్డి, పోలీసులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి చేరుకొని కోపంతో ఉన్న కుటుంబ సభ్యులను ప్రజలను సముదాయించారు. మృతుడు రాగుల అశోక్–నాగలక్ష్మి లకు కుమారుడు రవితేజ, కూతురు ఉన్నారు. అశోక్ ను హత్య చేసి వెంటనే చేపూరి రమేష్, అతని భార్య వెంకటలక్ష్మి, కుమారులు భరత్, విక్రమ్ లు వెంటనే రామాయంపేట పోలీస్ స్టేషన్ కు రక్తపు బట్టలతోనే వచ్చి భూ తగాదాలు గొడవపడ్డామని పోలీసులకు తెలుపగా పోలీసులు అనుమానంతో నిజంగా చెప్పాలని అనగా భూమిలోనే కొట్టుకున్నామని తెలిపారు. కానీ అశోక్ చనిపోయి ఉంటాడని వారు తెలపడంతో పోలీసులు ఉటావుటేనా లక్ష్మాపూర్ గ్రామానికి చేరుకొని పొలం వద్దకు వెళ్లి చూడగా అక్కడ అశోక్ తలపై పెద్ద బండరాయి ఎత్తేసి చంపినట్లు పోలీసులు చూశారు. వారితోపాటు గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు చూశారు. ఈ మేరకు ప్రజలు పెద్ద ఎత్తున రావడంతో వారిని సంపాదించి అక్కడ విచారణ విచారణ జరిపించి సాక్షాలు, తీసుకొని మృతదేహాన్ని ట్రాక్టర్లు రామాయంపేట ప్రభుత్వ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోస్టుమార్టం అనంతరం అశోక మృతదేయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాధితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి విలేకరులతో తెలిపారు. అశోకుని 9 గంటల సమయంలో అతి దారుణంగా హత్య చేసి ఉంటారని విలేకరులతో తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి తెలిపారు. కేసు విచారణ బయట పెడతామని తీరుస్తామని ఆయన తెలిపారు.

## చెరువు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్, నీటి పారుదల శాఖ అధికారులు




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,27 : వర్షాకాలం దృష్ట్యా ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మున్సిపల్ సిబ్బంది, నీటి పారుదల శాఖ సిబ్బంది సంయుక్తంగా కోరుట్ల పట్టణంలోని మద్దుల చెరువు, తాళ్లచెరువు, కంచరకుంటలను పరిశీలించి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ లో ఉన్న నిర్మాణాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి, డిప్యూటీ ఈఈ అభినయ్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రవీణ్ కుమార్, టిపిఎస్ రమ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ గజనంద్, నీటిపారుదల శాఖ అధికారులు తిరుమల్ కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాసామర్థ్యాలు మెరుగుపడాలి.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 27: గురువారం చిల్పిచేడు జిల్లా పరిషత్ పాఠశాల అంగన్వాడి కేంద్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.కలెక్టర్ చిల్పిచెడు జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు పిల్లలు చదువులో వెనుకబడినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తించారు. వెంటనే ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ సబ్జెక్టుల వారీగా బోధన నైపుణ్యాలు మెరుగుపడాలని తద్వారా పిల్లలకు ఉత్తమ ఫలితాలు ఉంటాయని చెప్పారు ఒక నెల గడువులోపు బోధనా విధానాల్లో మార్పు రావాలని మళ్లీ క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థుల సామర్థ్యాల్లో వ్యత్యాసం కనపడకూడదని ఆదేశించారు.అనంతరం చిల్పిచెడు గ్రామంలోపర్యటించి బడి బయట పిల్లలు ఎవరైనా ఉన్నారా స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి చిన్నపిల్లలకు అందుతున్న పౌష్టికాహారం వివరాలను సంబంధిత అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో మూడు సంవత్సరాలు నిండిన చిన్నపిల్లలనుఅంగన్వాడి సెంటర్లో చేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## బిబిపేట వాసికి రాష్ట్రస్థాయి పురస్కారం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27: కామారెడ్డి జిల్లా కేంద్రంలోగల డైరీ కళాశాలలో జరిగిన సమాచార హక్కు చట్టం రాష్ట్ర అవగాహన సదస్సు జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి ,మరియు ఆర్టిఐ రాష్ట్ర డైరెక్టర్ ఏం .ఏ. సలీం కూడా విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాజన్న, రాష్ట్ర డైరెక్టర్ సలీం. మాట్లాడుతూ బీబీపేటకు చెందిన కొంగరి యం.నాంపల్లి సమాజానికి చేసినటువంటి నిస్వార్థ సేవలను గుర్తించి. ఆర్.టి.ఐ, చట్టం పట్ల అవగాహన కల్పించుట, విద్యాహక్కు చట్టం పై అవగాహన, బాల్యవివాహాల నిర్మూలన చట్టం గూర్చి, సైబర్ క్రైమ్ నేరాల గూర్చి అవగాహన కల్పించుట, చట్టాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని అవగాహన కల్పించుట, వంటి అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేసినందుకుగాను ఆర్టిఐ రాష్ట్ర కమిటీ తరఫున, బెస్ట్ "సోషల్ వర్కర్ అవార్డును" ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ షబానా బేగం. శ్రీనివాస్. ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## నాగన్న బావిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27: లింగంపేట మండల కేంద్రంలో నాగన్న బావిని గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ప్రాచీన కట్టడాలను పరిరక్షించడానికి స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కొనియాడారు. ప్రాచీన కట్టడాలను భావితరాలకు తెలియజేయడానికి స్వచ్ఛంద సంస్థలు వాటిని పునరుద్ధరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా నాగన్న బావికి వెళ్లడానికి పర్మేషన్ రోడ్డు వేయాలని అధికారులకు చెప్పారు. రోడ్డు కిరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా మొక్కలు నాటాలని సూచించారు. నాలుగు హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. బావి చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా పూడికతీత పనులు చేపట్టడం ద్వారా బావిలో వర్షపు నీరు నిలిచి సమీపంలోని బోర్లలో భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. పునరుద్ధరణ చేసిన తీరును స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కలెక్టర్ కు వివరించారు.లింగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మతు పనులను కలెక్టర్ పరిశీలించారు. స్లాబు మరమ్మత్తులు, తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం పనులు పూర్తయినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం వండే విధానాన్ని చూశారు. రుచికరమైన వంటలు ఉండాలని ఉండాలని ఏజెన్సీ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు గణితం బోధించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు.
విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. వారికి నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న వసతులను, మందులు, సిబ్బంది వివరాలను జిల్లా ఉప వైద్యాధికారి శోభా రాణిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాల్లో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఉన్నాయని, వాటిని తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా మార్చాలని పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్ ను ఆదేశించారు. కార్యక్రమంలో డిఎల్పిఓ సురేందర్, ఎంపీపీ గరీబున్నిసా, ఎంపీడీవో నరేష్, మండల విద్యాధికారి రామస్వామి, పంచాయతీ రాజ్ ఎఈ రాకేష్, వైద్యాధికారిని హిమబిందు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలు దొంగలించి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 27): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట చెందిన ఆశ్రమ పాఠశాలకు చేర్చాల్సిన పాఠ్యపుస్తకాలను బుధవారం రాత్రి ఆశ్రమ పాఠశాలలో పనిచేసే వర్కర్లు దొంగతనంగా తీసుకుపోయి పాత సామాన్లు అమ్ముకునే వారికి విక్రయించారు.ఇట్టి విషయంపై విచారించి చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో రికార్డుఅసిస్టెంట్ వెంకటయ్య బాలస్వామి లకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ జిల్లాకు సంబంధించి ఆశ్రమ పాఠశాలలో ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలను అందులో పనిచేసే వర్కర్లు దొంగతనంగా తీసుకుపోయి పాత సామానుకు అమ్ముకున్నారని వారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం పాఠ్యపుస్తకాలు అందించాలని పంపితే జిల్లా డిటీడీఓ, అదే విధంగా జిల్లా ఉన్నత అధికారులు పట్టించుకోకుపోవడం వలన వర్కర్లు వాళ్ళు ఇష్టానుసారంగా అమ్ముకున్నారని వారన్నారు. జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకుండా లక్షల రూపాయలు జీతాలు తిని నిమ్మకు నీరెట్టినట్టుగా అధికారుల పరిరక్షణ లోప లోపంగానే వాళ్లు ఎప్పటినుంచో ఇలా అమ్ముకుంటున్నారు కాబట్టే ఎవరి భయం లేకుండా పాలు పాఠ్యపుస్తకాలు అమ్ముకున్నారని వారన్నారు. సమగ్ర విచారణ చేసి జిల్లా డిటీడీఏ పై సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ సునీల్ ఆంజనేయులు అభిరాం తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 27: వికారాబాద్ నియోజకవర్గం మోమిన్పేట్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ తదిరులు పాల్గొన్నారు

## ఎంతో కాలం ఎదురు చూస్తున్న పీఈటీల కళ కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరినందుకు పండితుల ఆనందం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 27): గత 20 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న భాషా పండితుల పి. ఈ. టి.10479 పోస్టుల అప్గ్రేడేషన్ కల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చినందుకు పండితుల ఆనందానికి అవదులు లేకుండా పోయింది. గురువారం 27.06.2024 న ప్రమోషన్ తీసుకొని వారంతా కొత్త పాఠశాల లో జాయిన్ అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు బి.ఇ. విజయ్ కుమార్ , నాయకులు నాగర్ కర్నూలు ఎం.యల్.ఎ కూచుకుళ్ల రాజేష్ రెడ్డిని కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎం. ఎల్. ఏ.కి ధన్యవాదాలు తెలియజేశారు. ఎం. ఎల్.ఏ రాజేష్ రెడ్డి మరియు డీఈవో డాక్టర్ గోవింద రాజులు చేతుల మీదుగా ప్రమోషన్ ఆర్డర్లు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు బి.ఇ.విజయ్ కుమార్ నాయకులు కొంగరి జానయ్య లు తీసుకున్నారు.

## జిల్లా మత్స్య సహకార సంఘం మొదటి కార్యవర్గ సమావేశం

- ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్ ,
- జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఫిషరీస్ ఆఫీస్ లో జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ చేప పిల్లల టెండర్స్ నోటిఫికేషన్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి అన్నారు, జిల్లాలోని పలు గ్రామ సొసైటీలలో ముదిరాజులకు మత్స్య సహకార సభ్యత్వం చేయడం గురించి, సభ్యత్వం ఉన్న సభ్యులకు గల ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద ఇన్సూరెన్స్ వివరాలు గురించి డిస్టిక్ ఫిషరీస్ ఆఫీసర్ రాణా ప్రతాప్ ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నీరటి నరసింహ నాయుడు డైరెక్టర్స్ హనుమంతు, రామకృష్ణ, ఆనంద్, పెద్ద విజయ్, ఆంజనేయులు, సరిత,వెంకటేష్, ఎదురింటి శ్రీనివాసులు,ఉషనప్ప పాల్గొన్నారు.

## రైతు దారుణ హత్య.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 27: గురువారం ఉదయం లక్ష్మాపూర్ గ్రామ శివారులో చేపురు రమేష్ అతని భార్య మరియు అతని కొడుకులు కలిసి అదే గ్రామానికి చెందిన రాగుల అశోక్ అనే వ్యక్తిని భూ వివాదాల నేపథ్యంలో ఈరోజు ఉదయం వారి యొక్క భూమి వద్ద గొడ్డలితో బండరాయితో బలంగా అశోక్ తలపై కొట్టి చంపినారు. అని అశోక్ యొక్క తమ్ముడైన శేఖర్ పోలీస్ స్టేషన్ కి వచ్చింది ఫిర్యాదు చేసినారు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేయాగా, సీఐ వెంకటరాజు గౌడ్ రామయంపేట్ విచారణ ప్రారంభించడం జరిగింది.

# గంజాయి సాగు రవాణా చేస్తే కఠిన చర్యలు ఖేడ్



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 27: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ గంజాయి సాగు చేసిన అక్రమ రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రూపేష్ హెచ్చరించారు.నారాయణఖేడ్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు ఎస్పీ మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. నారాయణఖేడ్ డీఎస్పి వెంకట్ రెడ్డి నారాయణఖేడ్ కంగ్టి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్. చంద్రశేఖర్ డి సి ఆర్ బి సి ఐ రమేష్ పాల్గొన్నారు

# నిట్ పేపర్ లీక్ ప్రధాని మోడీ బాధ్యతా వహించాలి





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 27): నిట్ పేపర్ లీక్ కు వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్ ఆద్వర్యం లో ఢిల్లీలో గురువారం జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షుడు శివ సేన రెడ్డి పిలుపు మేరకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల ప్రకారం అచ్చంపేట కు చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి.చత్రు నాయక్, రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొణిదెల రాము,అచ్చంపేట అసెంబ్లి ప్రెసిడెంటు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య,, నర్శిహ్మా నాయక్, జాన్ పాల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. మోడీ ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానీ మోసం చేశారు అని అన్నారు. నీట్, నెట్ పేపర్ లీక్ చాలా దుర్మార్గపు చర్య అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యతా వహించి, ప్రధాని పదవికి చేతగాని తనంగా భావించి రాజినామ చేయాలని డిమాండ్ చేశారు. నిట్, నెట్ పేపర్ లీక్ నిందుతలను కఠినంగా శిక్షణ చాలన్నారు.

## సిద్దేశ్వర ఆలయ కళ్యాణ మండపం కోసం శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కి ఆలయ కమిటీ వినతి



తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 27: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కంగ్టి లోని ప్రసిద్ధ సిద్దేశ్వర ఆలయం యొక్క కళ్యాణమండపం కొరకు ఆలయ కమిటీ సభ్యులు శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కి వినతి పత్రం అందచేశారు దానికి తక్షణమే స్పందించి న శాసన సభ్యులు ఈవో కి కాల్ చేసి మందిరం విశిష్టత కలిగిందని ఇక్కడి ప్రజలు ఎక్కువగా అరదిస్తారని అక్కడ ఫంక్షన్ హాల్ కడితే చాలా మంది పేదలకు ఉపయోగపడుతుందని అన్నారు దీనికి ఈవో స్పందించి అతి త్వరలో చేయడానికి ప్రయత్నిస్తాని ఎమ్మెల్యే కి తెలియచేయడం జరిగింది కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ కాకుండా రోడ్డు ను కూడా అతిత్వరలో శాంక్షన్ చేయిస్తానని.గుడికి తగిన గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేద్దాం అని అన్నారు వినతి చేసిన వెంటనే స్పందించినందుకు ఆలయ కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేసారు

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



తెలంగాణ కెరీటం పిట్లం ప్రతినిధి: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం పెద్ద రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం నాడు పాఠశాల విద్యార్థులకు ప్రధానోపధ్యాయులు శ్రీలత మరియు అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ చైర్మన్ వసంతమ్మ గారు ఉచిత ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. పిల్లలకు నాణ్యమైన దుస్తులు సకాలంలో ప్రభుత్వం అందించినందుకు పిల్లలు చాలా సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విఠల్ , నబీ, స్వరూప , శివ నాగేశ్వర రావు , పుష్పలత, ఆ ప్రాంత క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గోపాల్ ఠాకూర్ తది తరులు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ ప్రోత్సాహక రాయితీ నిధులు విడుదల

**– జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమల అధికారి చక్రపాణి.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 27): జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సాహక రాయితీ నిధు లను ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి చక్రపాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయితీ నిధులను రైతుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేసేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా రూ.1621.28 లక్షల నిధులు విడుదల చేశారన్నారు. జిల్లాలో 2022–23 సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులకు రెండో సంవత్సరం ఆయిల్ పామ్ తోట మెయింటెయిన్స్, అంత రపంటల సాగు కోసం, తోట యాజమాన్యానికి రూ. 1,13,73075 (ఒక కోటి 13 లక్షల 73 వేల 75 రూపాయలు) మొత్తం 668 మంది రైతుల ఖాతాలో జమ చేశాము అదేవిధంగా 2023–24 మొదటి సంవత్సరం ఆయిల్ పామ్ తోట మెయింటెయిన్స్, అంత రపంటల సాగు కోసం, తోట యాజమాన్యానికి రూ.28,87,618(28 లక్షల 87 వేల ఆరు వందల పద్దెనిమిది రూపాయలు) విడుదల అయ్యాయన్నారు మొత్తం 171 మంది ఆయిల్ పామ్ రైతుల ఖాతాలలో జమ చేశాము. ఈ ఆయిల్ పామ్ తోటల ప్రోత్సాహకం అంతర పంటల సాగుకు రూ.2,100, ఆయిల్ పామ్ తోట యాజమాన్యం కోసం రూ.2,100 మొత్తం కలిపి రూ.4,200 ఒక ఎకరానికి చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమచేసే చేశామని అన్నారు.అదే విధంగా జిల్లాలో ఆయిల్ పామ్ తోటలు, పండ్ల తోటలు, కూర గాయ తదితర పంటలు పండించే రైతులకు సబ్సిడీ పైన డ్రిప్ పరికరాలు అందించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ 100%,సన్న చిన్న కారు రైతులకు 90% సబ్సిడీ , పెద్ద రైతులకు 80% సబ్సిడీపై డ్రిప్ పరికరాలను అందించడం జరుగుతుందని, అదేవిధంగా 75% సబ్సిడీపై స్ప్రింక్లర్ పైపులను అందజేయడం జరుగుతుందని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి చక్రపాణి తెలిపారు. ఇందులో భాగంగా 2024 –25 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలో 1400 ఎకరాల ఆయిల్ ఫామ్ పంటలు, పండ్ల తోటలకు 723 ఎకరాలు అదేవిధంగా 1289 ఎకరాల లో స్ప్రింక్లర్ రైతులకు అందజేయడం జరుగుతుంది. కావున అర్హత గల రైతులు రైతు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్,1బి, మరియు పాస్ పోర్ట్ సైజు ఫోటోను తీసుకొని మీసేవ కార్యాలయంలో అప్లై చేసుకొని సంబంధిత ఉద్యాన అధికారి కార్యాలయంలో కేవలం డిడి రూపంలో చెల్లించి సమర్పించవలసిందిగా కోరారు. యూనిట్లను అప్లికేషన్ సీనియార్టీ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు.

# డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందించాలి: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్..

**– శాంతిభద్రతలు కాపాడటంలో బ్లూ కోర్ట్స్ సిబ్బంది ముందు ఉండాలి.**






తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: గురువారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బ్లూ కోట్స్ సిబంధికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పాల్గొని మాట్లాడుతూ... సమాజంలో శాంతి భద్రతలు కాపాడడంలో బ్లూ కోట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం అందించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల యొక్క ధన, మాన, ప్రాణ, రక్షణకు కాపాడవలసిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉన్నదని కావున పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్నటువంటి (వర్టికల్స్) విభాగాలలో ఉన్నటువంటి బ్లూ కోర్టు సిబ్బంది ముందు వరుసలో ఉండి ఆపద సమయంలో తక్షణ స్పందన కలిగి ఉండాలని ఎస్పీ తెలిపారు. బ్లూ కోట్స్ సిబ్బంది మంచి క్రమశిక్షణ, సమయపాలన, వృత్తి పట్ల బాధ్యత, యూనిఫామ్ నీట్ టర్ణఅవుట్ కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని ప్రజలతో సూచించారు. సమాజంలో వేగంగా పెరుగుతున్న జనాభా మరియు సాంకేతికంగా అనేక మార్పులు చెందుతున్నయి ఈ తరహాలోనే నేరాలు బాగా పెరుగుతున్నాయి నేరాలు అరికట్టడంలో పోలీసు వ్యవస్థలో కూడా మార్పులు రావాలని ప్రతి ఒక్కరు సాంకేతికంగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తక్షణ స్పందన డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు బ్లూ కోర్ట్స్ సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో ఉన్న సంబంధిత ప్రదేశాలకు వెళ్లి బాధితులకు సహాయం చేయాలని అత్యవసర కాల్స్ వచ్చినప్పుడు సంబంధిత ఎస్ హెచ్ ఓ కు సమాచారం ఇస్తూ అక్కడికి వేగంగా చేరుకోవాలని అక్కడ ఎటువంటి సమస్యను రిసీవ్ చేసుకున్న సమయం, ప్రమాద స్థలం కు చేరుకున్న సమయం, సమస్య పరిష్కరించుటకు మరియు పరిష్కారం లకు పట్టిన సమయం వంటి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. సమస్య పెద్దదిగా ఉంటే వెంటనే పై అధికారులకు తెలపాలి అని సూచించారు. డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించకుంటే సంబంధిత వ్యక్తులపై శాఖపారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నేరస్తులపై నిఘా తమ పరిధిలోని ఉన్న పాత నేరస్తుల పై నేర ప్రవృత్తి గల వ్యక్తులు రౌడిలు, అనుమానిత వ్యక్తులు, మొదలగు నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని ప్రతిరోజు పాత నేరస్తులను తనిఖీలు చేస్తూ వారి కదలికలపై నిఘ ఏర్పాటు చేయాలని తెలిపారు.


### బ్లూ కోర్ట్స్ సిబ్బంది ముందస్తు

నేర నియంత్రణలో భాగంగా ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు ఆస్తుల దగ్గర పాయింట్ బుక్స్ ఏర్పాటుచేసి ప్రతిరోజు తనిఖీ నిర్వహిస్తూ సంబంధిత ఏరియాలో గస్తీ నిర్వహించాలని సూచించారు. ఎక్కువగా జన సమర్థత గల ప్రదేశాలలో, స్కూల్స్, కాలేజ్, హాస్పిటల్స్, బస్టాండ్, ఏరియాలలో విజిబుల్ పోలీస్ ఇంకా ఉండి ప్రజల్లో భద్రతాభావం పెంపొందించాలని తెలిపారు.

కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, వాణిజ్య సంస్థలు కాలనీలు, అసోసియేషన్స్, వెల్ఫేర్ అసోసియేషన్స్ మొదలగు వ్యక్తులతో కమ్యూనిటీ సమావేశాలు ఏర్పాటు చేసి సీసీటీవీ కెమెరాల గురించి అవగాహన కల్పించి తమ ఏరియాలో పెట్టుకునే విధంగా చూడాలని, అలాగే సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బ్లూ కోట్స్ విధులు నిర్వర్తించేవారు అప్రమత్తంగా ఉండాలని ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎన్ లింగయ్య, సిఐ రామ్ లాల్, ఐటి కోర్ టీం శ్రీనివాసులు, జిల్లా బ్లూ కోర్ట్స్, పెట్రో కార్స్ పోలీసు సిబంది మొదలగు వారు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డిజిపి. శ్రీ రవి గుప్త ఎస్పీలు కమిషనర్లకు వీడియో కాన్ఫరెన్స్





తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిది: గురువారంసాయంత్రం పోలీసు కమిషనర్లకు, జిల్లాల ఎస్పీలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జులై నెలలో అమల్లో రానున్న నూతన చట్టాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా లిఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జులై నెలలో అమల్లోకి రానున్న నూతన చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్షా అదినియం–2023 చట్టాలపై నారాయణపేట జిల్లాలో పోలీసు అధికారులకు, సిబ్బందికి 100% ట్రైనింగ్ కంప్లీట్ చేయడం జరిగిందని తెలిపారు.

ఈ ట్రైనింగ్ నిరంతరం కొనసాగిస్తామని జిల్లా పోలీసులకు పూర్తి అవగాహన వచ్చేవరకు వర్క్ షాప్స్ నిరంతరం నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ. యన్ లింగయ్య, ఎస్బి సిఐ రామ్ లాల్, డి సి ఆర్ బి ఎస్ఐ సునీత మొదలగు వారు పాల్గొన్నారు.

## ఈ పాస్ ద్వారా ఎరువుల విక్రయాలు



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 27: మెదక్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు విజయనిర్మల గురువారం రామయంపేటలోని పలు ఎరువుల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణతో కలిపి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు మాట్లాడుతూ... ఎరువుల దుకాణాల యజమానులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని మరియు ఈ పాస్ మిషన్ల ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలను జరపాలని అందరూ డీలర్లు తప్పనిసరిగా ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం నిబంధనలు పాటించాలని ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ వారికి రిపోర్టులను అందజేయాలని స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలని డీలర్లను ఆదేశించారు ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ వివరాలు సేకరించి ఈపాస్ మిషన్లో నమోదు చేయాలని, రైతులు కూడా తప్పనిసరిగా ఎరువులు కొనేటప్పుడు తమ ఆధార్ వివరాలను షాపు యజమానులకు అందజేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ మాట్లాడుతూమండల వ్యాప్తంగా యూరియా 444 మెట్రిక్ టన్నులు,డిఏపి 40 మెట్రిక్ టన్నులు 399 మెట్రిక్ టన్నులు కాంప్లెక్స్ ఎరువులు, 38 మెట్లు టన్నుల పొటాష్ ఎరువులు అందుబాటులో ఉన్నవని తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా పరిగి ఎమ్మెల్యేని ఆహ్వానించడం జరిగింది



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 27: పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఈనెల 30/06/2024 జరిగే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో కనకం మొగులన్న పి ఏ సి స్ చైర్మన్,బ్లాక్ బి అద్యక్షులు కర్రె భారత్ కుమార్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పి .రఘురాం,వెంకటయ్య, సాయిబాబు,నర్సింలు,లక్సమం ఎల్లయ్య వెంకటయ్య ప్రభు ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## స్ టీ మినీ గురుకులలో సికిల్ సెల్ అనిమియా వ్యాధి అవగాహన సదస్సులో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 27: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని మూడు గుంటల వద్ద గల.స్ టీ మినీ గురుకులలో నిర్వహించిన సికిల్ సెల్ అనిమియా వ్యాధి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు.డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి పిల్లలందరూ తమ ఆరోగ్యన్నీ జాగ్రత్తగా చూసుకోవాలని శుభ్రత ని పాటించాలని ఆరోగ్యం బాగుంటే జీవితం బాగుంటుందని అన్నారు

హాస్టల్ సిబ్బందిని కూడా పిల్లలకు మెనూ ప్రకారం మంచి ఆహారం పెట్టాలని వాళ్లని కూడా తమ పిల్లల వలే చూసుకోవలని అన్నారు అనంతరం పిల్లలకు యూనిఫార్మ్ లు.షూస్ మరియు పుస్తకాలు అందించడం జరిగింది కార్యక్రమంలో.శాసన సభ్యులతో పాటు జిల్లా సీనియర్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి .ప్రిన్సిపల్ బాలమని.తుర్క పల్లి పీహెచ్ ఇంచార్జ్ హరిని సీనియర్ నాయకులు రమేష్ చౌహన్ మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి శంకర్ ముదిరాజ్.మనూర్ ఎంపీటీసీ సిద్ధ రెడ్డి.పరుశురాం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు ఉండాలి

- నాణ్యమైన భోజనం అందించాలి.
- విద్యార్థినీలకు పాఠ్యపుస్తకాలు తక్షణమే అందించాలి.
- నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు ఉండాలని, తాగునీటి వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం ఆమె మక్తల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఏ ఏ పనులు చేపట్టారు ? ఇంకా ఏం పనులు చేయాల్సి ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 560 మంది విద్యార్థులు ఉన్నారని తెలుసుకున్న ఆమె వారి సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు, తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలోని పలు తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. గురువారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏం తిన్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు వచ్చాయా అని అడిగారు. ఇంకా కొంతమంది కి యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందలేదని విద్యార్థుల ద్వారా తెలుసుకున్న కలెక్టర్ వెంటనే, ఆయా విద్యార్థులకు యూనిఫాంలు పాఠ్యపుస్తకాలు అందజేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలోని పదో తరగతి గదిలోకి వెళ్ళి విద్యారులతో మాట్లాడారు. పదో తరగతి లో 10 జీపీఏ ఎంతమంది సాధిస్తారని విద్యార్థులను అడిగారు. మీకు అవసరమైన వసతి సౌకర్యాలను, విద్యా ప్రమాణాలను పెంచేందుకు తాము కృషి చేస్తామని, డిసెంబర్ వరకు సిలబస్ కూడా పూర్తి అవుతుందని, చివరగా కష్టపడి పరీక్షలు రాసి 10 జిపిఏ సాధించాల్సింది మీరే అని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆమె సంగం బండ రోడ్ మార్గంలో ని కస్తూర్బా విద్యాలయాన్ని పరిశీలించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అక్కడి ఎస్.ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఆ పాఠశాలలోని 6, 8, 9, వ తరగతి తో పాటు ఇంటర్ సెకండియర్ విద్యార్థులతో మాట్లాడి, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని అందరికీ అల్ ది బెస్ట్ చెప్పారు. ఆ పాఠశాల ప్రహరిని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో వివిధ రకాల పూల, పండ్ల మొక్కలు పెంచాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఈ కస్తూర్బా పాఠశాలను ఒక మాడల్ గా మార్చాలని అక్కడి ఎస్ ఓ ను సూచించారు. కాగా అంతకు ముందు కలెక్టర్ మండలంలోని ఉప్పర్ పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి కొత్తగా చెప్పట్టిన నిర్మాణ వనుల గురించి తెలుసుకున్నారు.

ఆ పాఠశాలలోనూ విద్యార్థులకు యూనిఫాంలు నేటికీ పంపిణీ చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే యూనిఫాంలు అందజేయాలని ఆదేశించారు. ఆ పాఠశాలకు చెందిన ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఆయా కార్యక్రమాలలో పి ఆర్ ఈ ఈ హీర్యా నాయక్, సెక్టోరల్ ఆఫీసర్ శ్రీనివాస్, మక్తల్ తహశీల్దారు సువర్ణ రాజు, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర ముత్తడి కాలువను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియా

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27: కామారెడ్డి పట్టణంలోని బుర్ర మత్తడి కాలువను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, పేరుకుపోయిన మట్టిని డ్రైనేజ్ నీటి కాల్వ,( మంచినీటి కాలువ ) పరిశీలించారు అలాగే ఈ యొక్క మత్తడి కాలువ పనులు అతివేగంగా చేయాలని మున్సిపల్ అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, పట్టణ కౌన్సిలర్లు, నజీరుద్దీన్,



మహమ్మద్ అంజాద్ ఇమ్రాన్ మొయినుద్దీన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు,

# ప్రకృతి వనాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27: కామారెడ్డి పట్టణంలోని 24 వార్డులోని ఉన్న ప్రకృతి వనాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ, ప్రకృతి వనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు మున్సిపల్ కార్మికులకు ఎప్పటికప్పుడు చెట్లకు నీళ్లు అందేలా చూడాలని మరియు శుభ్రంగా చుట్టుపక్కల ఉంచాలని మున్సిపల్ కార్మికులకు చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలోని మున్సిపల్ కమిషనర్



సుజాత, వార్డ్ కౌన్సిలర్ ఇల్లందుల లత వేణు, ఇమ్రాన్ మొయినుద్దీన్ పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రం చుట్టూ ఓమ్ని వ్యాన్ నడపుతూ రైతుల యోగక్షేమలు తెలుసుకున్న కేసీఆర్



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూన్ 27: మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎర్రవల్లి గ్రామ సమీపంలో ఉన్న తన వ్యవసాయ క్షేత్రం చుట్టూ ఓమ్ని వ్యాన్ నడిపి,మార్గమధ్యలో కలిసిన రైతుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత ప్రమాదవశత్తు కెసిఆర్ ఎడమ కాలు తొంటి విరగడం జరిగింది.ఆస్పత్రిలో కాలుకు ఆపరేషన్ చేయించుకున్న అనంతరం డాక్టర్ల సూచన మేరకు ఆరు నెలలుగా కర్ర సహాయంతో నడిచారు. ఈరోజు డాక్టర్ల సూచనల ప్రకారం మ్యానువల్ గా తమ వ్యవసాయ క్షేత్రం చుట్టూ కారు నడిపారు.తమ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న పాండురంగ డ్యామ్ దగ్గరికి వెళ్లి నీటిమట్టం గమనించారు.మార్గమధ్యలో చుట్టుపక్కల ఉన్న రైతులతో ఆప్యాయంగా మాట్లాడి భూగర్భ జలాల నీటి ఎద్దడి గురించి మరియు పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫామ్ హౌస్ కు విచ్చేసిన కార్యకర్తలతో నాయకులతో ప్రేమగా మాట్లాడి,యోగక్షేమాలు తెలుసుకున్నారు.అధికారంలో లేమని అధైర్యపడవద్దని నాయకులకు కార్యకర్తలకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి,నాయకులు బట్టు అంజిరెడ్డి,వేముల ప్రశాంత్ రెడ్డి,జాంగిర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మలిశెట్టి యాదవును పరామర్శ అలాగే ఎర్రబోగుడ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే




తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 27: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం హంగిర్గ గ్రామానికి చెందిన గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మాల్షెట్టి తండ్రి బాపు మారుతప్ప గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి నాగల్ గిద్ద మండలం ఎర్రబోగుడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ తండ్రి నర్సయ్య కి ఇటీవల ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్న ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి.గ్రామ తాజా మాజీ సర్పంచ్ విజయ్ కుమార్. గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చేందర్. కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ.నాయకులు భీమన్న తుకారం.శోభన్ వారితోపాటు తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మాల్గొండ నాయకులు బసవరాజ్ రామచందర్. తుకారం.తదితరులు ఉన్నారు

# నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి దశల వారీగా శిక్షణా తరగతులు




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27: ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు హాజరైన జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్యేశించి డి సి ఆర్ బి డీఎస్పీ మదన్ లాల్ మాట్లాడుతూ.. జూలై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా జూలై 1వ తేది నుండి కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాల గురించి ప్రతి ఒక్క అధికారి, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందులో భాగంగా జిల్లా పోలీసులందరికీ విడతలవారీగా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 17వ బ్యాచ్ శిక్షణ తరగతులో భాగంగా ఈరోజు కూడా 40 మంది పోలీస్ సిబ్బంది శిక్షణకు హాజరు అవడం జరిగినది. కొత్త చట్టాలైన (1) భారతీయ న్యాయ సంహిత, (2) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు (3) భారతీయ సాక్ష్యా అధినియం-2023. ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన తరగతులను తీసుకోవడం జరిగినది. అధికారులకు, సిబ్బందికి వీటిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలం అని, కొత్త చట్టాలపై అవగాహణ రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యం అవుతుందని డి సి ఆర్ బి డీఎస్పీ మదన్ లాల్ తెలుపడం జరిగినది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సిఐ రామన్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ కళాశాలలో 'మిషన్ పరివర్తన' సదస్సు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,27 : కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ జూనియర్ కళాశాలలో 'మిషన్ పరివర్తన' కార్యక్రమంలో భాగంగా బుధవారం కోరుట్ల ఎస్ఐ కిరణ్ కుమార్ విద్యార్థులకు గంజాయిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లడుతూ డ్రగ్స్ వాడడం వల్ల వ్యక్తి నియంత్రణ కోల్పోయి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడానికి అవకాశం ఉంటుందని, కావున ప్రతి వ్యక్తి గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి అరికట్టడానికి అవసరమైన చర్యలను తెలియజేస్తూ విద్యార్థులకు అవగాహన




కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అంజయ్య గౌడ్, డైరెక్టర్ హరిప్రియ, కళాశాల ప్రిన్సిపల్ సకినాల రాజు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బాన్స్ వాడ సబ్ డివిజన్ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి సింధుశర్మ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27: ఐపిఎస్ పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి డిఎస్పి, సిఐలను, ఎస్ఐలను అడిగి కేసు ఫైల్స్ ను పరిశీలించడం జరిగినది. కేసులను సాధ్యమైనంత తొందరగా విచారణ పూర్తి చేసి నిందితులకు త్వరగా శిక్ష పడే విధంగా చూడాలని తెలిపారు.గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి అధికారి కృషి చేయాలి. సైబర్ నేరాల గురించి మహిళల రక్షణ చట్టాల గురించి షీటీమ్స్, కళాబృందం కార్యక్రమాలలో అధికారులు తప్పకుండా పాల్గొనాలి. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.నూతనముగా వస్తున్న టెక్నాలజీని మరియు చట్టాలు ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో అదనపు ఎస్పి శ్రీ. కె. నరసింహారెడ్డి , బాన్స్ వాడ డిఎస్పి సత్యనారాయణ, సీఐలు నరేశ్, కృష్ణ సత్యనారాయనగౌడ్, మరియు ఎస్సైలు పాల్గొన్నారు.

# ముఖ్య గమనిక.. పలు రైళ్లు రద్దు



కాజీపేట-బలార్ష మధ్య మూడో రైల్వే లైన్ నిర్మాణ పనులు జరుగుతున్న ఈ నేపథ్యంలో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. జులై 7వ తేదీ వరకు 78 రైళ్లు రద్దు చేయగా, 36 రైళ్లను మరో మార్గంలో మళ్లించనున్నట్లు తెలిపింది. సికింద్రాబాద్ డివిజన్‌లోని ఆసిఫాబాద్ - రెచ్నీ స్టేషన్ల మధ్య ఈ మూడో రైల్వే లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపింది. ప్రయాణికులు గమనించాలని కోరింది.

# గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 27 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ సబ్జెక్టులకై 2024, 25 విద్యాసంవత్స రానికిగాను విద్యా బోధన చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి .పెద్దన్న విలేకరుల సమావేశంలో తెలిపారు. సంబంధిత సభ్యులు పీ.జీ.లో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ తెలిపారు. అంతే కాకుండా పి. హెచ్. డి, ఎన్. ఈ. టి. ఎస్. ఈ. టి. అర్హతలు కలిగినవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల ఒకటి తేదిన, సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తులను పూర్తిస్థాయి వివారాల తో పాటు అందించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టీ. పెద్దన్న ఒకప్రకటనలో కోరారు

# ప్రజా పాలనలో పారదర్శకత్వే అత్యంత ప్రామాణిక్యం



- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తన నిధుల ద్వారా 50 లక్షల రూపాయలు మంజూరు.
- ఇకపై ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్ష.
- రైతుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి.
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.






తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 27): ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు గౌరవంతమైన పాలన అందించేందుకు అధికారులు జవాబుదారితనంగా పనిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం నాగర్ కర్నూలు జిల్లా ఐడిఓసి సమావేశం మందిరంలో జిల్లా అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన శాసనమండలి సభ్యులు కూచూకుళ్ల దామోదర్ రెడ్డి, గోరేటి వెంకన్న, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లతో కలిసి నీటిపారుదల, రెవిన్యూ, వైద్య ఆరోగ్య, మెడికల్ కళాశాల, విద్యుత్, పౌరసరఫరాలు, మిషన్ భగీరథ శాఖలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థల పై నమ్మకం కలిగేలా అధికారుల చర్యలు ఉండాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ సమస్యలపై ప్రజలకు అధికారులు గౌరవిస్తూనే వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంటుందని ఆయన చెప్పారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంతో పని లేకుండానే ప్రతి ఒక్కరికి కావలసిన సమాచారాన్నిఅందించాలన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇందిరమ్మ పాలన అందించాలని కృత నిక్షయంతో ప్రభుత్వం పని చేస్తుందని, అధికారులు అదేవిధంగా పనిచేయాల్సిఉంటుందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని రైతులందరికీ సాగునీరు అందించేందుకు జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలకు ఎల్లప్పుడూ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. జిల్లా అభివృద్ధికి నిధులకు ఎలాంటి కొదవలేదని, ఆయా శాఖల అధికారులు తమ శాఖల్లో అభివృద్ధి పనుల పురోగతిలో వేగం పెంచాలన్నారు. ముందుగా ఆయన నీటిపారుదల శాఖ పై సమీక్షించారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు కావలసిన భూసేకరణ పనులను అధికారులు వెంటనే పూర్తి చేయాలని అందుకు అనుగుణంగా రానున్న రానున్న ఆరు మాసాల్లో ప్రాజెక్టును పూర్తిచేసి ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరానికి నీరు అందించేలా అధికారులు కృషి చేయాలన్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఇప్పటికే ఇప్పటికే అధిక భాగంపనులు పూర్తయినందున మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు ఆయకట్టు పరిధిలోని ప్రతి రైతు పొలానికి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కాలువల్లో జనుము, చెత్త తొలగించేందుకు ఇంజనీరింగ్ అధికారులతో కావలసిన ఎస్టిమేషన్ నివేదికలను,రూపొందించాలన్నారు. ప్రభుత్వ ఆస్తులు, భూములను కాపాడేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసుల నమోదు తో పాటు నష్టాన్ని రికవరీ చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికై ప్రతి గ్రామంలోని రైతుల నుండి వివరాలను స్వీకరించేందుకు ప్రత్యేక ప్రొఫార్మాలను రూపొందించి, భూ యజమాని పేరు, భూమి అతనికి ఎలా వచ్చింది పూర్తిస్థాయి వివరాలను నమోదు చేసి ధరణి సమస్యల పరిష్కారానికి నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రానికి ఓ రోల్ మోడల్ గా నిలిచేలా ధరణి సమస్యల పరిష్కారం జరగాలన్నారు. అధికారులు ప్రజలకు చిత్తశుద్ధితో జవాబుదారితనంగా పనిచేసే వారికి రెండు చేతులు జోడించి నమస్కరిస్తామని, అందుకు అనుగుణంగా పనిచేసే అధికారులకు అదే స్థాయిలో కఠిన చర్యలు ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి తన నిధులనుండి 50 లక్షల రూపాయలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో కావలసిన మౌలిక సదుపాయాలతో పాటు సిబ్బంది వసతులకు కావలసిన పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. సమాజంలో అన్ని వృత్తుల కంటే వైద్య వృత్తి గొప్ప దన్నారు. ప్రతి ఒక్క డాక్టర్ సేవా భావంతో ముందుకు వచ్చి పేదలను ఆదుకోవాలని సూచిం చారు. ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, డాక్టర్లు మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. మెడికల్ కాలేజీకి జిల్లా ఆసుపత్రికి మిషన్ భగీరథ కనెక్షన్ ఇచ్చి నీటిని అందించాలని మిషన్ భగీరథ అధికారులను మంత్రి ఆదేశించారు. శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతిరోజు తనకు వద్దకు వచ్చే 100 మంది రైతుల్లో ఎక్కువమంది ధరణి సమస్యలపైనే వస్తున్నారని, ధరణి సమస్యలపై వచ్చే రైతులకు తహసిల్దార్లు రైతులతో దురుసుగా ప్రవర్తించకుండా వారి సమస్యపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. బిజినపల్లి మండలం లోని ఎన్నికల ముందు హడావిడిగా మార్కండేయ ఎత్తిపోత పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించిందని, ఏడు నెలల గడిచిన ఇంతవరకు ఎలాంటి పురోగతి లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇంతకు ఆ ప్రాజెక్టు పనులు జరుగుతాయా జరగవాని అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు తమ శాఖల పురోగతి అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేలతో సంబంధిత సమస్యలపై చర్చిస్తే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని సూచించారు. అధికారులు పూర్తి పారదర్శకంగా పనిచేయాలి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ మంత్రివర్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు సూచనలు చేసిన విధంగా ప్రజలకు మెరుగైన పాలన అందించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేయాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా తాహసిల్దార్లు రానున్న వారం రోజుల్లో పెండింగ్ ధరణీ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ధరణి ఫిర్యాదుల పరిష్కారం కోసం రాత్రి 9 గంటకు ప్రతిరోజు టెలికాన్ కాన్ఫరెన్స్ నిర్వహించడంతోపాటు ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, నిర్లక్ష్యం వహించే తాహసిల్దార్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా విడుదల అయ్యే ప్రతి నీటిని జిల్లాకు రైతాంగానికి వినియోగించాలంటే ప్రతి నియోజకవర్గంలో ఐదు టీఎంసీల నేటి నిలువల కోసం ఒక రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూషన్ కెనాల్లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ నుండి కృష్ణానది నుండి ఎత్తిపోసిన నీరు మళ్లీ కృష్ణా నదిలోకే వెళుతుందని తద్వారా విద్యుత్ ఖర్చు వృధా అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని సేవ్ గవర్నమెంట్ ల్యాండ్స్ అనే నినాదంతో విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న నిజమైన వారికే పోడు భూముల సమస్యలను పరిష్కరించాలన్నారు. తన నియోజకవర్గంలో కొత్తగా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ...కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని, ప్రతిరోజు రైతులు తనతో వాగ్వివాదం చేస్తున్నారని, రైతులకు నష్టపరిహారం అందేలా అధికారులు పరిష్కారాన్ని త్వరితగతన చర్యలు చేపట్టాలన్నారు. ధరణిలో కొంతమంది పట్టా రైతుల భూములు ఇళ్ల స్థలాలుగా చూపిస్తున్నాయని, వాటిని రెవెన్యూ అధికారులు సరి చేయాలని చూపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజాప్రతినిధులతో చర్చించి అభివృద్ధి పలాలను ప్రజలకు చేరేలా అధికారుల కృషి ఉండాలని ఎమ్మెల్యే సూచించారు...నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ...నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో మొన్న గాలివానకు 200 కు పైగా విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయని, వెంటనే వాటిని పునరుద్ధరించాలన్నారు. కొంతమంది ఎఈలు ప్రజా ప్రతినిధులు చెప్తే వినాలని ధోరణిలో ఉన్నారని, ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించాలని ఆయన సూచించారు. ధరణి, రెవిన్యూ సమస్యలపై వచ్చే రైతులకు తహసిల్దార్లు వినయంతో వారికి సమాధానం చెప్పి పని అవుతుందో లేదో అనే విషయాన్ని తెలియజేయాలన్నారు. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, చీర్ల శ్రీనివాసులు, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

- గత పాలకులు దుబ్బాక ను పట్టించుకోలేదని ఆరోపణ
- దుబ్బాక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డికి సాటిలేరు
- దుబ్బాక మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్



దుబ్బాకజూన్27,(తెలంగాణ కెరటం): గత పాలకులు దుబ్బాక నియోజకవర్గంలోని సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేశారని , దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని దుబ్బాక మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ అన్నారు. గురువారం దుబ్బాక మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముత్యం రెడ్డి ఆశయ సాధన కోసం చెరుకు శ్రీనివాస్ రెడ్డి తలపెట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్రలో దుబ్బాక నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ వారీ సమస్యలతో పాటు నియోజకవర్గంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన రోడ్లు, మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన సరైన పరిహారం అందని రైతుల బాధలు,నిరుద్యోగుల గోసలను చెరుకు శ్రీనివాస్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు అన్నారు. కానీ గత పాలకులు ఈ నియోజకవర్గ ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకున్న, పలకరించిన దాఖలు లేవన్నారు. గత పాలకులు అధికారం కోసం పోటీ పడ్డారే తప్ప, దుబ్బాక అభివృద్ధి మరిచి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న ఘనత ఆ రెండు పార్టీ నాయకులకే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దుబ్బాక నియోజకవర్గ సమస్యలను చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ల దృష్టికి తీసుకువెళ్లారని గుర్తు చేశారు.

కాంగ్రెస్ పాలనలోనే దుబ్బాక నియోజకవర్గ సమస్యలు పరిష్కారం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలంతా గ్రామీణ ప్రాంతాల్లోనీ నెలకొన్న సమస్యలు తెలుసుకోడానికి ప్రతి కార్యకర్త ముందుండి పని చేస్తున్నారని అన్నారు.

## యువతలో నైపుణ్యాన్ని గుర్తించేందుకే.. ఈ స్కిల్ సెన్సస్



ఏపీ రాష్ట్రవ్యాప్తంగా యువతలో నైపుణ్యాన్ని గుర్తించేందుకు ఈ స్కిల్ సెన్సస్ తీసుకొచ్చింది ప్రభుత్వం. వారిలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి.. అందుకు అనుగుణంగా వారు ఉపాధి అవకాశాలు పొందే దిశగా అడుగులు వేస్తారు. నైపుణ్యాన్ని గుర్తించడంతో పాటుగా అవసరమైన శిక్షణ ఇవ్వడం కోసం నైపుణ్య గణనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రతి మనిషి కోరికలు ఉంటాయి.. వాటిని సాధించుకోవాలంటే విజ్ఞానం, మెళకువలు కూడా ఉండాల్సిందే.

## దూసుకెళ్తున్న అంబానీ స్టాక్..

స్టాక్ మార్కెట్లలో కొన్ని స్టాక్స్ అద్భుతాలు చేస్తుంటాయి. ఇన్వెస్టర్లకు నిలకడగా రిటర్న్స్ అందిస్తుంటాయి. కొన్ని షార్ట్ టర్మ్‌లో.. మరికొన్ని లాంగ్ టర్మ్‌లో అదిరిపోయే లాభాల్ని ఇస్తుంటాయి. ఆయా స్టాక్స్ పెరిగేందుకు కొన్ని అంశాలు దోహదం చేస్తుంటాయి. ముఖ్యంగా ఆయా కంపెనీల పనితీరు, ఫలితాలు ప్రకటన, ప్రణాళికలు, పెట్టుబడి వ్యూహాలు ఇలా ఎన్నో ఉంటాయని చెప్పొచ్చు. చిన్న ప్రకటనతో స్టాక్ వరుసగా పెరగడం లేదా తగ్గడం కూడా జరగొచ్చు. దేశంలో మార్కెట్ విలువ పరంగా అతిపెద్ద కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్. దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముకేశ్ అంబానీ సంస్థ ఇది. దీంట్లో చాలా మంది ఇన్వెస్ట్ చేస్తుంటారు. అయితే ఈ స్టాక్‌లో ఇన్వెస్ట్ చేసే వారికి గుడ్‌న్యూస్. గత 3 రోజులుగా ఈ షేరు పుంజుకుంటూనే ఉంది. ఈ క్రమంలోనే రికార్డులు సృష్టిస్తోంది.

## బి ఆర్ ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 27: కామారెడ్డి నియోజకవర్గంలోని భిక్కనూర్ మండల కేంద్రానికి చెందిన జ్యమగోని ప్యాట్ల నవ్య మృతి చెందగా ఆమె భర్త స్వామి గౌడ్ కు, బీబీపేట్ మండలం యాడరం గ్రామానికి చెందిన అరేటి వడ్ల సంగమేశ్వర మృతి చెందగా అతని భార్య ఆరేటి స్వప్న లకు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల చొప్పున మొత్తం 04 లక్షల రూపాయల బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ భీమా నుండి మంజూరైన చెక్కులను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆయన నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ప్రమాదవశాత్తు పార్టీ కార్యకర్తలు మృతి చెందగా వారి కుటుంబాలను రోడ్డున పడకుండా పార్టీ భీమా నుండి 2 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది తెలిపారు. పార్టీ కార్యకర్తలను కాపాడుకోవాలనే మంచి ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ప్రమాద భీమా చేయించారని అన్నారు. పార్టీ కార్యకర్తలు అధర్య పడవద్దని పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, ఎంపీపీ బాలమణి . పార్టీ నాయకులు బిక్కి జీ బల్వంత్ రావు , రమేష్, భూరెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి బల్వంత్ రావు పాల్గొన్నారు.

## మూతలు టైట్‌గా పెడుతున్నాడని భర్తకు విడాకులు!

ఓ మహిళ రెడ్డిట్ పోస్ట్‌లో పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. జాడీల మూతలు కావాలనే టైట్‌గా పెడుతున్నాడన్న ఆగ్రహంతో భర్త నుంచి విడాకులు కోరిందో భార్య. రెడ్డిట్ పోస్ట్‌లో ఈ ఘటన వైరల్‌గా మారింది. తాము కలిసున్న ఐదేళ్లుగా మూతలు తీసేందుకు తాను టార్చర్ అనుభవించానని డైవర్స్ పిటిషన్‌లో భార్య తెలిపారు. అతడ్ని భరించడం తన వల్ల కాదని తేల్చి చెప్పారు. అయితే, ఆహార పదార్థాలు తాజా ఉండాలనే తాను అలా చేసినట్లు భర్త సమర్థించుకున్నారు.

# సినిమా



## మొదటి సినిమాతోనే హిట్ సంపాదించిన హీరోయిన్‌లు

కొందరు హీరోయిన్ లు మొదటి సినిమాతోనే సూపర్ క్రేజ్ ను సంపాదిస్తుంటారు. ఒక్క సినిమా హిట్ అయితే చాలు వరుస ఆఫర్లు వస్తాయి. కానీ ఆచితూచి అడుగులు వేస్తే మాత్రమే తర్వాత లైఫ్ ఉంటుంది.లేదంటే సినిమా ఇండస్ట్రీలో కనిపించడం కష్టమే. అయితే మొదటి సినిమాతోనే మంచి క్రేజ్ ను సంపాదించిన కొందరు హీరోయిన్ ల గురించి ఇప్పుడు చూసేద్దాం.మృణాల్ ఠాకూర్:సీతారామం సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది మృణాల్ ఠాకూర్. తొలి సినిమాతో క్రేజీ ఫ్యాన్ బేస్ సంపాదించుకుని చాలా సినిమాల్లో ఆఫర్లను సంపాదించింది. ఇప్పుడు కూడా ఈమె చేతిలో సినిమాలు ఉన్నాయి. దుల్కర్ సల్మాన్ తో జతకట్టి పాన్ ఇండియా రేంజ్ లో హిట్ ను సంపాదించింది.కీర్తి సురేశ్: కీర్తి సురేశ్ కూడా తొలి సినిమాతోనే తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. నేను శైలజలో అమ్మడు నటనకి ఫిదా అయ్యారు కుర్రాళ్లు . కానీ ప్రస్తుతం ఈమె చేతిలో ఎక్కువగా సినిమా అవకాశాలు లేనట్టుగానే కనిపిస్తుంది. కానీ దసరా సినిమాతో దేశం నలుమూలలా అభిమానులను సంపాదించుకుంది అమ్మడు. కృతిశెట్టి, ఇవానా: తొలి చిత్రం ఉప్పెన సినిమాతో కృతి శెట్టి తెలుగులో ప్రేక్షకుల మనుసును గెలుచుకుంది. చాలామందికి ఫేవరేట్ హీరోయిన్ అయిపోయింది ఈ బ్యూటీ. ఓరచూపులు, కొంటె నవ్వులతో కుర్రాళ్లను ఫిదా చేసింది.



## శివ కార్తికేయన్‌తో రష్మిక మందన్న?

కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కమల్ నిర్మాణంలో వస్తున్న అమరన్ షూటింగ్ పూర్తి చేసుకోగా విడుదలకు సిద్ధమవుతుంది. ఇక ఈ చిత్రం అనంతరం తమిళ దిగ్గజ దర్శకుడు మురుగదాస్‌తో కలిసి ఒక సినిమా చేస్తున్నాడు. రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ విద్యుత్ జమ్మల్ విలన్‌గా నటిస్తున్నాడు. భారీ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రానుంది. అయితే ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే శివకార్తికేయన్ మరో ప్రాజెక్ట్ ఒప్పుకున్నట్లు తెలుస్తుంది. శివ కార్తికేయన్‌కు డాన్ వంటి హిట్ అందించిన దర్శకుడు సీబీ చక్రవర్తితో ఎస్‌కే మరో సినిమా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీలో కథానాయికగా రష్మిక మందన్న అయితే బాగుంటుందని మేకర్స్ అనుకుంటున్నట్లు సమాచారం. మరోవైపు ప్రముఖ నటుడు ఎస్‌జె సూర్య కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రను పోషించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. సీబీ చక్రవర్తి డాన్ చిత్రంలో కూడా ఎస్‌జె సూర్య కీలక పాత్రలో నటించాడు. దీంతో ఎస్‌జేను మళ్లీ తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.





## బాలయ్య రూట్లో నడుస్తున్న కోలీవుడ్

సీనియర్లలో చాలా మంది ఒకే ఫార్ములాను ఫాలో అవుతున్నారు. కోలీవుడ్ నుంచి ఆల్రెడీ రజనీ కాంత్ అండ్ కమల్‌హాసన్ ఈ రూట్లో ఉన్నారు. తెలుగు నుంచి నేనున్నా అంటున్నారు నందమూరి బాలకృష్ణ.ఇంతకీ ఈ ముగ్గురు హీరోలు ఫాలో అవుతున్న పాథ్ ఏంటి? వాళ్ల అప్‌కమింగ్ ల సంగతులేంటి? కమాన్ లెట్స్ వాచ్... నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ డైరక్షన్‌లో ఓ తెరకెక్కుతోంది. ఈ మాఫియా డాన్ కేరక్టర్‌లో బాలయ్య కనిపిస్తారని టాక్ నడుస్తోంది.సీనియర్లలో చాలా మంది ఒకే ఫార్ములాను ఫాలో అవుతున్నారు. కోలీవుడ్ నుంచి ఆల్రెడీ రజనీ కాంత్ అండ్ కమల్‌హాసన్ ఈ రూట్లో ఉన్నారు. తెలుగు నుంచి నేనున్నా అంటున్నారు నందమూరి బాలకృష్ణ. ఇంతకీ ఈ ముగ్గురు హీరోలు ఫాలో అవుతున్న పాథ్ ఏంటి? వాళ్ల అప్‌కమింగ్ ల సంగతులేంటి? కమాన్ లెట్స్ వాచ్...నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ డైరక్షన్‌లో ఓ తెరకెక్కుతోంది. ఈ మాఫియా డాన్ కేరక్టర్‌లో బాలయ్య కనిపిస్తారని టాక్ నడుస్తోంది. ఈ కేరక్టర్‌లోని డెప్త్ కూడా నెవర్ బిఫోర్ అన్నట్టే ఉంటుందట. ఆల్రెడీ విడుదలైన బర్త్ డే గ్లింప్స్ కూడా ఈ విషయాన్నే స్ట్రాంగ్‌గా చెబుతోందని అంటున్నారు అభిమానులు.అటు కోలీవుడ్ సీనియర్లు కూడా బాలయ్య రూట్లోనే అడుగులు వేస్తున్నారు. లోకేష్ కనగరాజ్ డైరక్షన్‌లో రజనీకాంత్ నటిస్తున్న కూలీ. ఈ లో రజనీకాంత్ గోల్డ్ స్మగ్లర్‌గా, డాన్‌గా కనిపిస్తారనే ఎప్పటి నుంచో ఉన్నాయి. ఆల్రెడీ ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయింది.అటు కల్కితోనూ, ఇండియన్2తోనూ త్వరలోనే పలకరించనున్నారు యూనివర్శల్ స్టార్ కమల్‌హాసన్.



## 'కల్కి 2898 ఏడీ' రివ్యూ..

**సినిమా: కల్కి2898ఏడి**

**తారాగణం: ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపిక పదుకొనే, దిషా పటానీ, రాజేంద్రప్రసాద్, శోభన..**

**దర్శకుడు: నాగ్‌అశ్విన్**

**నిర్మాత: సి.అశ్వనీదత్**

**నిర్మాణం: వైజయంతీమూవీస్**

పాన్‌ఇండియా స్టార్‌గా మారాక ప్రభాస్ నుంచి వచ్చిన ఏ సినిమాకీ రానంత హైప్ 'కల్కి 2898ఏడీ'కి వచ్చింది. దర్శకుడిగా నాగ్ అశ్విన్ చేసింది రెండు సినిమాలే అయినా.. రెండూ గొప్ప సినిమాలు కావడం, ప్రతిష్టాత్మక వైజయంతీమూవీస్ నుంచి వస్తున్న సినిమా కావడం, నాగ్‌అశ్విన్ ఎంచుకున్న కథ కావడం.. అన్నింటినీ మించి అమితాబ్, కమల్ లాంటి ఆలిండియా సూపర్‌స్టార్లు ఇందులో భాగం కావడం.. ఇవన్నీ ఈ సినిమా హైప్‌కి గల కారణాలు కావచ్చు. సినిమా ప్రమోషన్ విషయంలో కూడా వినూత్న పద్ధతుల్ని అనుసరించారు చిత్రయూనిట్. దాంతో సినిమాను ఎప్పుడు థియేటర్లో ఎక్స్‌పీరియన్స్ చేద్దామా? అని ప్రేక్షకులు ఆతృతగా ఎదురుచూశారు. ఆ ప్రభావం వసూళ్లపై తప్పనిసరిగా ఉంటుందని చెప్పొచ్చు. 600కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800కోట్ల బిజినెస్ చేసింది. మరి అందరి అంచనాలను 'కల్కి 2898ఏడీ' అందుకున్నాడా? ఊహించినట్టే విజువల్ వండర్‌గా సినిమా ఉందా? ఈ ప్రశ్నలకు సమాధానం కావాలంటే ముందు కథలోకెళ్లాలి.

### కథ

6వేల సంవత్సరాల క్రితం జరిగిన కురుక్షేత్ర సంగ్రామం చివరి అంకం నుంచి ఈ కథ మొదలవుతుంది. బ్రహ్మాస్త్ర ప్రయోగంతో ఉత్తర గర్భాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించాడు అశ్వత్థామ(అమితాబ్). కానీ కృష్ణపరమాత్మ బ్రహ్మాస్త్రానికి అడ్డుపడి అపాండవం జరగకుండా అడ్డుకున్నాడు. ఈ దుశ్చర్యకు పాల్పడ్డ అశ్వత్థామను 'మానని గాయాలతో ఇలా చావులేకుండా పడివుండు' అని శపించాడు. అశ్వత్థామ శాపవిమోచనం అడగ్గా.. 'ఉత్తర గర్భంలోని బిడ్డను చంపడానికి ప్రయత్నించి పాపం మూటగట్టుకున్న నువ్వు.. నా వచ్చే అవతారంలో తల్లి గర్భంలో ఉన్న నన్ను కాపాడి పుణ్యాన్ని మూటగట్టుకుంటావ్.. అప్పుడే నీకు శాపవిమోచనం' అని కృష్ణుడు చెప్పాడు. ఇది జరిగిన ఆరువేల సంవత్సరాల తర్వాత అసలు కథ మొదలైంది. అది 2898వ సంవత్సరం. కలి ప్రభావంతో ప్రపంచం దాదాపుగా నిర్వీర్యమైపోయింది. లక్షలకోట్ల జీవరాసులతో, పంచభూతాత్మకమైన భూమి కళావిహీనం అయ్యింది. వనరులన్నీ నిండుకున్నాయి. నదులన్నీ ఇంకిపోయాయి. ఇక భూమిపై మిగిలింది మూడే ప్రాంతాలు. కాశీ, శంబల, కాంప్లెక్స్. తిరగబడ్డ పిరమిడ్ ఆకృతిలో ఉండే కాంప్లెక్స్.. భూసారాన్నంతటినీ పీల్చి తనలో నిక్షిప్తం చేసుకుంది. దాంతో సకలసౌకర్యాలు, సంపద కాంప్లెక్స్ పరమయ్యాయి. కాంప్లెక్స్ ఆధిపత్యంపై శంబల వాసులు నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నారు. ఇక కాశీవాసులైతే ఎలాగైనా కాంప్లెక్స్‌లో చోటు కోసం ప్రయత్నిస్తున్నారు. వారిలో భైరవ(ప్రభాస్) ఒకడు. ఎలాగైనా యూనిట్స్(డబ్బు) సంపాదించి, కాంప్లెక్స్‌లో చోటు సంపాదించడం భైరవ లక్ష్యం. దానికోసం తప్పులు కూడా చేస్తుంటాడు. ఇక కాంప్లెక్స్‌ని పాలించే రాజు సుప్రీం యాస్కిన్(కమల్‌హాసన్). భయంకరమైన నరరూపరాక్షసుడు. అతని వయసు 200ఏళ్లు. తన రాజ్యంలో స్త్రీలు గర్భం దాల్చడం నిషిద్ధం. మరోవైపు పరమాత్మ రాకకోసం అశ్వత్థామ కాశీలోని ఓ భూగర్భ దేవాలయంలో ఎదురుచూస్తున్నాడు. అలాంటి పరిస్థితుల్లో తన ప్రమేయం లేకుండా సుమతి(దీపిక పదుకొనే) అనే అమ్మాయి గర్భం దాల్చింది. ఆ గర్భంలో ఉన్నది సాక్షాత్ శ్రీమన్నారాయణుడి అవతారమైన కల్కి. కల్కి గర్భంలోకి ప్రవేశించగానే.. భూమిపై ఊహించని మార్పులు సంభవిస్తుంటాయి. అప్పటికే భూగర్భంలో దొరికిన అర్జునుడి గాండీవం(%ూతీయబఖు ఔఝుజూశీఅ%) యాక్టివేట్ అయ్యింది. పరమాత్మ ఆవిర్భావాన్ని ముందే గమనించిన అశ్వత్థామ జనారణ్యంలోకి అడుగుపెట్టాడు. జరుగుతున్న శకునాలను గమనించిన కాంప్లెక్స్ దానికి కారణమైన సుమతి గర్భస్థశిశువును చంపడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆ తల్లి గర్భంలోని దేవదేవుడ్ని అశ్వత్థామ కాపాడగలిగాడా? యూనిట్స్ సంపాదించి కాంప్లెక్స్‌లో స్థానం సంపాదించాలనే భైరవ కోరిక నిజమైందా? అసలు 'కల్కి' అవరించాడా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

### విశ్లేషణ

తెలుగు సినిమా చరిత్రలో వచ్చిన వినూత్న ప్రయోగం ఇది. మూడు గంటలపాటు ప్రేక్షకుడికి హాలీవుడ్ సినిమాను చూస్తున్న ఎక్స్‌పీరియన్స్‌ని అందించాడు దర్శకుడు నాగ్‌అశ్విన్. వందల సంవత్సరాల తర్వాత టెక్నాలజీని తెరపై చూపిస్తూ.. మరోవైపు మన పురాణాల్లోని పాత్రల్ని ఈ కథలో ఇన్వాల్వ్ చేస్తూ ఓ కొత్త అనుభూతిని అందించాడు. 'కల్కి 2898ఏడీ' చూస్తుంటే తెలుగు సినిమా చూస్తున్నంట్టుండదు. హాలీవుడ్ సినిమా చేస్తున్న ఫీలింగే కలుగుతుంది. అంత గొప్ప టెక్నాలజీని ఇందులో చూడొచ్చు. సినిమా చూస్తుంన్నతసేపు 'అవేంజర్స్', 'అవతార్ 'టెర్మినేటర్' సినిమాలు గుర్తొస్తాయి. ఆ స్థాయి సాంకేతికత ఇందులో చూడొచ్చు. అయితే.. హాలీవుడ్ సినిమాను ప్రేరణగా తీసుకొని భారతీయ సినిమా తీయడం తప్పుకాదు. భారతీయ కథతో హాలీవుడ్ సినిమా తీయడం తప్పు. అలా చేయాలన్నా సంస్కృతి సహకరించదు. 'కల్కి' సినిమా విషయంలో అదే జరిగింది. పైగా ఈ కథ రెండు భాగాలుగా చెప్పేది కాదనేది పలువురి అభిప్రాయం. కేవలం రెండు భాగాలుగా చేయడానికే అవసరంలేని కథనాన్ని, అసంబద్ధమైన సన్నివేశాలను చొప్పించారని పలువురు అభిప్రయపడుతున్నారు. దీనివల్ల సినిమా కాస్త ల్యాగ్ అనిపిస్తుంది. ముఖ్యంగా ప్రథమార్థమంతా హాలీవుడ్ తరహా భారీతనాన్ని చూపించుకోడానికే సరిపోయింది. దానికితోడు భైరవ కామెడీ సీన్స్ పంటికింద రాళ్లులా అనిపిస్తాయి. కాశీ, శంబల, కాంప్లెక్స్ సినేరియా, యూనిట్స్ కోసం హీరో సాహసాలు, అర్థంలేని కామెడీ సీన్స్.. ప్రథమార్థం మొత్తం ఇదే. ఇక ద్వితీయార్థం అసలు కథలోకెళ్తాం. దీపిక పదుకొనే నటించిన సుమతి పాత్ర గర్భవతి అయినప్పట్నుంచి, ఆ బిడ్డను కాపాడటానికి అశ్వత్థామ చేసే పోరాటాలు, సుమతిని కాంప్లెక్స్ అప్పజెప్పి ఎలాగైనా డబ్బు గడించాలనే భైరవ ప్రయత్నాలు.. ఇవన్నీ ఇంట్రెస్ట్‌గా అనిపిస్తాయి. ఈ నేపథ్యంలో వచ్చే పోరాటాలు హాలీవుడ్ సినిమాలకు ఏ మాత్రం తగ్గవ్. ఈ కథనంలో మరో విశేషం ఏంటంటే.. ప్రభాస్ పోషించిన భైరవ పాత్రను కర్ణుడి అవతారంగా చూపించాడు నాగ్‌అశ్విన్. ఈ విషయాన్ని చివర్లో రివీల్ చేశాడు. కర్ణుడు కురుసామ్రాజ్యంలో స్థానంకోసం ఎలాగైతే తాపత్రయపడ్డాడో, ఇందులో భైరవ కూడా కాంప్లెక్స్‌లో స్థానం కోసం తాపత్రయపడుతూ ఉంటాడు. అందుకోసం కర్ణుడి మాదిరిగా తప్పులు కూడా చేస్తుంటాడు. ఇదంతా సింబాలిక్‌గా చూపించాడని చెప్పొచ్చు. అయితే.. కల్కి ఆగమనాన్ని, ఆయన చేసే దుష్టసంహారాన్ని చూడటానికి థియేటర్లలోకి వచ్చే ప్రేక్షకులకు ఈ సినిమా నిరాశనే మిగుల్చుతుంది. ఇప్పటివరకూ చూసింది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది అని చెప్పేలా సినిమా సాగింది. కల్కి జననం.. పోరాటం అంతా రెండో పార్ట్‌లోనే అని చెప్పకనే చెప్పాడు దర్శకుడు నాగ్‌అశ్విన్. ముఖ్యంగా ట్కక్లైమాక్స్ సూపర్. దైవశక్తితో కూడిన ఓ ద్రవాన్ని శరీరంలోకి తీసుకున్న యాస్కిన్ అతిబలవంతుడుగా అవతరించడం, పరమాత్మను గర్భంలో మోస్తున్న సుమతి.. యాస్కిన్ మనుషులకు దొరికిపోవడంతో ఫస్ట్‌పార్ట్‌ని ముగించాడు.

### నటీనటుల నటన

ఇందులో నటించిన వారంతా ఉద్దండులే. అమితాబ్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపిక, శోభన, రాజేంద్రప్రసాద్.. వీరి నటన గురించి ప్రత్యేకించి చెప్పుకునేదేముంది!.. అందరూ అద్భుతంగా నటించారు. కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుడిగా కనిపించి అందరినీ షాక్‌కి గురిచేశాడు రౌడీ హీరో విజయ్ దేవరకొండ. లెజెండ్రీ దర్శకులు రామ్‌గోపాల్‌వర్మ, రాజమౌళి కూడా చెరో సన్నివేశంలో తళుక్కున మెరిసి మాయమయ్యారు. దుల్కర్ సల్మాన్, మృణాళ్‌ఠాకూర్, ఫరియా అబ్దుల్లా ప్రత్యేక పాత్రల్లో కనిపించారు. సాంకేతికంగా ఇదో టెక్నికల్ మాయాజాలం. తెలుగు సినిమా స్థాయిని మరోస్థాయిలో నిలబెట్టేలా ఉంది ఇందులోని టెక్నికల్ వర్క్. పాటలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. కెమెరా విజువల్స్ సూపర్. సంతోశ్ నారాయణన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతం. రాజీ అనే పదానికి తావివ్వకుండా అత్యున్నత సాంకేతిక విలువలతో సినిమాను నిర్మించారు సి.అశ్వనీదత్. ఈ సినిమా పుణ్యమా.. తెరపై ఓ కొత్తలోకాన్ని ప్రేక్షకులు చూడొచ్చు. వైవిధ్యమైన చిత్రాలను ఇష్టపడే ప్రేక్షకులకు 'కల్కి 2898 ఏడీ' తప్పకుండా నచ్చుతుంది.

**బలాలు : కథ, నటీనటుల నటన, అబ్బురపరిచే సాంకేతికత**

**బలహీనతలు : కథనం, సన్నివేశాల సాగతీత..**

# దూకుడు... ఫ్లస్సా... మైనస్సా

-మొదటిపేజీ తరువాయి

రెండోది పార్టీ రాజకీయానికి సంబంధించినది. పాలనా పరమైన విషయానికి వస్తే.. రాష్ట్ర చిహ్నంలో మార్పు. కేసీఆర్ హయాంలో రూపొందించిన రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేపట్టాలని రేవంత్ రెడ్డి తీసుకున్న దూకుడు నిర్ణయంపై తెలంగాణ వ్యాప్తంగా తీవ్రంగా చర్చ సాగింది. కాకతీయ కళాతోరణం, చార్మినార్ వంటివి తొలగిస్తారన్న ప్రచారం జరిగింది. ఇవి రాజకరికపు ఆనవాళ్లు అన్న వ్యాఖ్యలు అధికార పక్షం నుండి వినపడ్డాయి. కాని కాకతీయుల వైభవం, చార్మినార్ సింబల్ అనేది తెలంగాణ చరిత్రతో ముడిపడిన అంశం. వీటిని తొలగిస్తారన్న ప్రచారాన్ని బీఆర్ఎస్ నేతలు చక్కగా వాడుకున్నారు. ప్రజల్లో కూడా కొంత భావోద్వేగం బయపడింది. దీంతో సర్దుకున్న సీఎం రేవంత్ రెడ్డి దీనిపై శాసన సభలో అన్ని పార్టీలతో చర్చించి ఓ నిర్ణయానకి వస్తానని చెప్పి రాష్ట్ర చిహ్నం మార్పును పక్కన పెట్టారు. అంటే ప్రజలను తన ఆలోచన ప్రకారం సిద్ధం చేయకుండా భావోద్వేగమైన అంశాల్లో ఒకే సారి మార్పులు చేపడితే వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందని రేవంత్ రెడ్డి కొంత ఆలస్యంగా గ్రహించారు. దూకుడుగా నిర్ణయం తీసుకోవాలనుకున్నా... ఇది ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన విషయమని పాక్షికంగా మార్పు నిర్ణయాన్ని పక్కన పెట్టారు. ఇక ఇప్పుడు రాజకీయంగా చూస్తే... జీవన్ రెడ్డి వ్యవహారం రేవంత్ రెడ్డి దూకుడు నిర్ణయానికి మరో ఉదాహరణ. పదేళ్ల పాటు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో రాజకీయంగా కాంగ్రెస్ తీవ్ర దుస్థితిని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. కేసీఆర్ ఆపరేషన్ ఆకర్ష్ కు పెద్ద పెద్ద నేతలే కారెక్కేసారు. కాని కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి మాత్రం కేసీఆర్ ఆహ్వానించినా పార్టీలో చేరనని, సున్నితంగా తిరస్కరించారు. ఆ సమయంలో జీవన్ రెడ్డి సీనియర్ లీడర్ గా తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి. కాంగ్రెస్ పార్టీలోను సీనియర్. అధిష్టానానికి విధేయుడు. సౌమ్యుడు. అంతే కాదు ఎలాంటి మరకలు లేని వ్యక్తిత్వం. అలాంటి లీడర్ కు తెలియకుండా.. తనపై పోటీ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను రేవంత్ గుట్టు చప్పుడు కాకుండ పార్టీలోకి తీసుకురావడం ఇప్పుడు కాంగ్రెస్ లో చర్చాంశనీయంగా మారింది. సాధారణంగా పార్టీలో ఎవరైనా కొత్తగా చేరాలంటే



ఏ జిల్లా నేత అయితే చేరతారో.... ఆ జిల్లా పార్టీ ముఖ్య నేతలతో చర్చిస్తారు. ఆ చేరే నాయకుడి వల్ల రాజకీయంగా జిల్లాలో చూపే ప్రభావాన్ని అంచనా వేస్తారు. స్వంత పార్టీ నేతల ఇబ్బందులపైన చర్చించాకే... కొత్త లీడర్ ను చేర్చుకుంటారు. లేదంటే జిల్లాలో ముఖ్యమైన సీనియర్ లీడర్ తో అయినా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. అలాంటిది ఏకపక్షంగా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ ను పార్టీలోకి తీసుకోవడం ఓ దూకుడు నిర్ణయంగానే చెప్పాలి. ఈ నిర్ణయంతో కినుక వహించిన జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. తనకు తెలియకుండా సంజయ్ కుమార్ ను ఎలా పార్టీలో చేర్చుకుంటారని అసమ్మతి గళం విప్పారు. దీంతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఆయనతో చర్చించి శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అయితే ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉండటం వల్ల జీవన్ రెడ్డి రాజీనామా చేసే విషయంలో వేచి చూసే ధోరణితో ఉన్నారు.. పార్టీ లైన్ ఇది కాదని సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా జీవన్ రెడ్డి కొంత ధిక్కార స్వరం వినిపించడం జరిగింది. ఈ వ్యవహారం టీ కప్పులో తుపానుగా ఉంటుందా.. లేక రాజకీయ తుపానుగా రానున్న రోజుల్లో దారి తీస్తుందా వేచి చూడాలి. ఎందుకంటే.. ఎన్నికల ముందు కాంగ్రెస్ లోచాలా మంది సీఎం సీటు ఆశించిన వారే. ఈ తరహా దూకుడు అలాంటి కొంత మంది అసంతృప్త నేతలకు అస్త్రంగా మారే ప్రమాదం లేకపోలేదు. సీఎం సీటుకు తనతో పాటు పోటీ పడిన నేతలతో పోల్చితే.. రేవంత్ రెడ్డి దూకుడు రాజకీయాలతోనే తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించారనడంలో సందేహం లేదు. ఆ కారణంగానే సీనియర్లు కాదని, మంత్రి పదవి చేపట్టని రేవంత్ రెడ్డిని ఏకంగా కాంగ్రెస్ అధిష్టానం సీఎం కుర్చీలో కూర్చోబెట్టారు. ఇప్పుడు అదే దూకుడు తనకు మేలు చేస్తుందా.. లేదా రాజకీయంగా కీడు చేస్తుందా అన్నది మాత్రం రానున్న రోజుల్లో అర్థం అవుతుంది. జాతీయ పార్టీల కోణం నుండి చూస్తే... స్టీరింగ్ మన చేతిలో ఉన్నా... అధిష్టానం డైరెక్షన్ లోనే బండి నడపాల్సి ఉంటుంది. ఇది రేవంత్ రెడ్డికి తెలియనిదేమి కాదు. కాని ఏదైనా నిర్ణయం తీసుకున్న తర్వాతే దాని ఫలితాలే... మన పని తీరుకు గీటు రాయిగా నిలుస్తాయి. తీసుకున్న నిర్ణయం దూకుడుతనంతో తీసుకున్నాదా... లేదా ఆలోచించి తీసుకున్నాదా అని. చూద్దాం రానున్న రోజుల్లో ఈ దూకుడు మరిన్ని విజయాలను రేవంత్ రెడ్డికి అందిస్తుందా... లేక బ్రేక్ వేస్తుందా అన్నది తేలాలంటే మాత్రం కొంతకాలం వేచి చూడాల్సిందే.

# ముఖ్యమంత్రి కావాలనే నా ఆకాంక్ష నెరవేరింది

**ఢిల్లీ:** టీపీసీసీ అధ్యక్షుడిగా కొత్తవారిని నియమించేందుకు ఏఐసీసీ కసరత్తు చేస్తోందనే ప్రచారం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పీసీసీ అధ్యక్ష పదవీకాలం ముగిసిందని అన్నారు. పీసీసీ కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పని చేస్తానని, అధ్యక్షుడి నియామకంపై తనకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏదీ లేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎవర్ని నియమించినా వారితో కలిసి పనిచేయడమే తన బాధ్యత అని అన్నారు. తాను టీపీసీసీగా ఉన్న కాలంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచామని ఆయన ప్రస్తావించారు. అసెంబ్లీ ఎన్నికలకు మించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు.

కేసీఆర్‌ను గద్దె దింపాలన్న తన జీవిత లక్ష్యం... అలాగే ముఖ్యమంత్రిని కావాలనే తన ఆకాంక్ష నెరవేరాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక తన ముందు ఉన్నది తెలంగాణ పునర్నిర్మాణం మాత్రమేనన్నారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తన పీసీసీ పదవీ కాలం ముగిసిందని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పని చేస్తానన్నారు. అధ్యక్షుడి నియామకంపై తనకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏమీ లేదని వెల్లడించారు.

తన పదవీ కాలంలోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి పనితీరును కనబరిచామన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటింగ్ శాతం పెరిగిందని గుర్తు చేశారు. తెలంగాణలో కేసీఆర్ పూర్తిగా చేతులెత్తేశారని... అందుకే బీజేపీ బలం పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసమైందని విమర్శించారు.

బీఆర్ఎస్‌కు డిపాజిట్లు వచ్చిన చోట తాము గెలిచామని, బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన చోట బీజేపీ గెలిచిందన్నారు. తాను కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోనని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీని లోక్ సభలో జీరో చేశామని... ఆ పార్టీని సున్నా చేయాలన్న తన కోరిక నెరవేరిందన్నారు.

ఇక కేసీఆర్ పూర్తిగా చేతులెత్తేయడం వల్లే బీజేపీకి లాభం జరిగిందని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లు వచ్చిన చోట తాము గెలిచామని, బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన చోట బీజేపీ గెలిచిందని అన్నారు. ఢిల్లీ మీడియాతో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్ చేశారు.

**కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోను**

తాను కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌కు గద్దె దింపాలన్న తన జీవిత లక్ష్యం నెరవేరిందని అన్నారు. " ముఖ్యమంత్రిగా నా రెండో కల నెరవేరింది. బీఆర్ఎస్‌ను లోక్‌సభభలో జీరో చేశాను. ఆ పార్టీని సున్నా చేయాలన్న కోరిక కూడా నెరవేరింది. తెలంగాణను పునర్నిర్మించడమే ఇప్పుడు నా ముందున్న ఏకైక లక్ష్యం. కేసీఆర్ పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసం అయింది" అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు

**శ్రీధర్‌బాబు చొరవతో**
**సమస్య పరిష్కారమైందని కితాబు**

కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎట్టకేలకు పెదవి విప్పారు. డాక్టర్ సంజయ్‌కుమార్‌ను పార్టీలో చేర్చున్న తర్వాత జరిగిన పరిణామాలు, జీవన్‌రెడ్డి అలక వంటి విషయాలపై మీడియా



సమావేశంలో మాట్లాడారు.

ఈ విషయంలో జీవన్‌రెడ్డి మనస్తాపానికి గురైన విషయం వాస్తవమేనని, తమవైపు నుంచి ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని రేవంత్ చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించారని తెలిపారు. జీవన్‌రెడ్డి అనుభవం, పార్టీపై ఆయనకున్న కమిట్‌మెంట్‌ను గుర్తించిన అధిష్ఠానం, ఆయన గౌరవానికి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందని చెప్పారు. జీవన్‌రెడ్డ తన అనుభవాన్ని ఉపయోగించి ఇకపై రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని పేర్కొన్నారు. జీవన్‌రెడ్డి విషయంలో గోతికాడి నక్కలు కొన్ని ప్రభుత్వానికి, పార్టీకి ఏదైనా జరిగితే బాగుండునని ఎదురుచూశాయని విమర్శించారు. ఒంటె పెదాలకు నక్కలు ఆశపడినట్టు గుంటనక్కలు పాపం బాగా ఎదురుచూశాయని ఎద్దేవా చేశారు. అయితే, జీవన్‌రెడ్డి వారికి అవకాశం ఇవ్వలేదని చెప్పారు. జీవన్‌రెడ్డి, ఆయన అనుచరులు, కార్యకర్తలు, సహచరులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ఫాంహౌస్‌లో పడుకోవడానికి నేను కేసీఆర్‌ను కాను**

మంత్రి పదవుల విస్తరణ, కొన్ని శాఖలకు మంత్రులు లేరన్న విలేకరుల ప్రశ్నకు రేవంత్ బదులిస్తూ.. ఏ శాఖా ఖాళీగా లేదన్నారు. విద్యాశాఖకు తానే ఫుల్‌టైం మినిస్టర్‌నని చెప్పుకొచ్చారు. ఫాంహౌస్‌లో పడుకుని పాలించేందుకు తాను కేసీఆర్‌ను కానని ఎద్దేవా చేశారు. రాజకీయ పార్టీలు నిర్వహించే పేపర్లు, టీవీ చానళ్లు వారి ప్రయోజనాల కోసం తప్పుడు వార్తలు రాస్తాయని, వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు.

**నెల రోజులపాటు మంత్రులే లేకున్నా ఎవరూ ప్రశ్నించలేదు**

కేసీఆర 2019లో ముఖ్యమంత్రి అయ్యాక నెల రోజులపాటు రాష్ట్రానికి మంత్రులే లేరని, ఆ రోజు ఎందుకిలా? అని ఒక్కరు కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. రాజకీయ పార్టీల పేపర్లు, టీవీ చానళ్లలో పడి ఎవరూ కొట్టుకుపోవద్దని, రాష్ట్ర పాలనను, శాఖలను ఇతర రాష్ట్రాలో పోల్చి చూసి చెప్పాలని కోరారు.

**మాలాగా ఎవరన్నా కలిశారా?**

తాము అధికారం చేపట్టాక కేంద్రంలోని మంత్రులను కలిసినట్టు ఏ రాష్ట్రం వారైనా కలిశారా? కనీసం బీజేపీ పాలిత రాష్ట్రాల మంత్రులు, సీఎంలు అయినా కలిశారా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఎక్కినమెట్టు ఎక్కకుండా కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నామని వివరించారు. ఏకకాలంలో రూ. 31 వేల కోట్ల రుణమాఫీకి నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు.

**బీఆర్ఎస్ కూడా ఫిర్యాదు చేయలేకపోయింది**

తాము అధికారంలోకి వచ్చాక జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో చిన్న ఘటన కూడా జరగలేదని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. అదే పొరుగు రాష్ట్రం ఏపీలో ఎన్నికల తర్వాత 40, 50 మంది అధికారులను తొలగించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. చివరికు బీఆర్ఎస్ కూడా తమపై ఫిర్యాదు చేయలేకపోయిందని పేర్కొన్నారు. పాలనను సమర్థంగా నిర్వహించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక అన్ని మతాల పండుగలు బ్రహ్మాండంగా జరిగాయని, మతపరమైన ఘటన ఎక్కడా చిన్నది కూడా జరగలేదని గుర్తు చేశారు. అంతేకాదు, ఒక్క రాజకీయ ప్రేరేపిత కేసు కూడా పెట్టలేదని పేర్కొన్నారు. దీనిని బట్టి పాలన బాగున్నట్టా? బాగా లేనట్టా? అన్నది చెప్పాలని ప్రశ్నించారు.

సిగ్గు వదిలేసిన కేసీఆర్‌కు మతికూడా పోయింది

ఫిరాయింపుల విషయంలో గగ్గోలు పెడుతున్న కేసీఆర్ సిగ్గు వదిలేయడంతోపాటు ఆయనకు మతి కూడా పోయిందని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఫిరాయింపులకు పునాదులు వేసింది ఎవరని ప్రశ్నించారు. 61 మంది ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను లాగేసుకున్న కేసీఆర్ ఇప్పుడు వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్టు ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పాపాలకు కేసీఆర్ తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు వెళ్ల ముక్కు మూడు అంగుళాలు అరిగిపోయేట్టు నేలకు రాయాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వం పడిపోతుందని ప్రచారం చేసింది వీళ్లు కాదా?**

ప్రజలు ఎన్నుకున్న తమ ప్రభుత్వం పడిపోతుందని, వంద రోజులు కూడా ఉండదని ప్రచారం చేసింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. దీనికి కేటీఆర్, హరీశ్ వంతపాడారని మండిపడ్డారు. ప్రజలు ఎన్నకున్న ప్రభుత్వం పడిపోతుందని రోడ్లమీదకు వచ్చి రంకెలేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు. చేతబడి చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్న వాడిని చూస్తూ కూర్చొంటామా? చెట్టుకు కట్టేసి బడిత పూజ చేయమా? అని ప్రశ్నించారు. 17 లోక్‌సభ సీట్లలోనూ ఓడిపోయి, 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయి, 14 చోట్ల మూడో స్థానంలో నిలిచాక కూడా కేసీఆర్‌కు కనువిప్పు కలగలేదని దుమ్మెత్తి పోశారు. తమకు ఓట్లేయకపోవడం ప్రజల తప్పు అన్నట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో 37.5 శాతం సీట్లు బీఆర్ఎస్‌కు వస్తే లోక్‌సభ ఎన్నికల్లో 16 శాతానికి పడిపోయాయని అన్నారు.

**కేటీఆర్ నియోజకవర్గంలో బీజేపీకి ఫస్ట్ ప్లేస్**

లోక్‌సభ ఎన్నికల్లో కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో ఎక్కడైనా బీజేపీకి ఫస్ట్ ప్లేస్ వస్తుందా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దీనిని బట్టి కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఆ రెండు పార్టీలు ఎంతగా కలిసి పనిచేశాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. సిద్దిపేటలో బీజేపీ, బీఆర్ఎస్‌కు సమానంగా ఓట్లు వచ్చాయని, బీఆర్ఎస్ కంచుకోట మెదక్‌లో ఆ పార్టీకి థర్డ్ ప్లేస్ వచ్చిందని, కాబట్టి కేసీఆర్‌కు ఇకనైనా కనువిప్పు కలిగితే మంచిదని హితవు పలికారు. మొన్నటి వరకు ఎమ్మెల్యేలను గేట్లు కూడా తాకనియ్యని కేసీఆర్.. ఇప్పుడు ఇంటికి పిలిచి భోజనాలు పెట్టే స్థితికి వచ్చారని ఎద్దేవా చేశారు. తలుపులు మూసి కాళ్లు పట్టుకుంటున్నారో, కడుపులో తలకాయ పెడుతున్నారో తనకు తెలియదని సెటైర్ వేశారు.

# సగం మందికే పెట్టుబడి

-మొదటిపేజీ తరువాయి

ఏ పథకమైనా అర్హులకు అందినప్పుడే దాని ఉద్దేశం నెరవేరుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ అందించింది. దీంతో ఈ నిధులు పక్కదారి పట్టాయి. రియల్ ఎస్టేట్ వెంచర్లు, కొండలు, గుట్టలకు కూడా రైతుబంధు సాయం అందింది. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ ఈసారి అర్హులకే రైతుబంధు అందించేలా మార్గదర్శకాలు సిద్ధం చేస్తోంది. పూర్త పారదర్శకంగా రైతుభరోసా స్కీమ్ అమలుచేస్తామని తెలిపింది. రైతుభరోసా అందించేందుకు ప్రభుత్వం గ్రామాల వారీగా సాగుభూమి వివరాలు సేకరిస్తోంది. రియల్ ఎస్టేట్ భూములు ఎన్ని ఉన్నాయి.. కొండలు, గుట్టలు ఎన్ని ఉన్నాయి. సాగులో లేని దేవాలయ భూములు, వక్ఫ్ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయి అనే వివరాలు మూడు రోజుల్లో ఇవ్వాలని వ్యవసాయాధికారులకు సూచించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఏటా రూ.10 వేల చొప్పున చెల్లించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఈమేరకు అర్హులను ఎంపిక చేస్తోంది. ఇదే సమయంలో కౌలు రైతులకు కూడా ఏడాదికి రూ.15 వేల చొప్పున రైతుభరోసా ఇస్తామని తెలిపింది. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించింది. అయితే ఈ స్కీం ఇంకా అమలు కాలేదు. ప్రస్తుత సీజన్‌లో రైతు భరోసా కింద రైతులకు మాత్రమే సాయం అందించే అవకాశం ఉంది. ఈ క్రమంలో అనర్హులను తొలగించి రైతు భరోసా సాయం అందించేందుకు కసరత్తు చేస్తోంది. రైతు భరోసా కొత్త మార్గదర్శకాల ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ చెల్లింపుదారులు, ప్రజాప్రతినిధులు, బడా వ్యాపార వేత్తలకు పెట్టుబడి సాయం అందదు. బీడుభూములు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఈ పథకం వర్తించదు. దీంతో ప్రభుత్వానికి భారీగా నిధులు మిగులాయని సీఎం భావిస్తున్నారు. ఇక రైతుభరోసాను 5 ఎకరాలలోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి మాత్రమే వర్తింపజేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిని బీఆర్ఎస్ తప్పు పడుతోంది. కానీ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ప్రకారం.. రైతు భరోసా 10 ఎకరాలలోపు వారికే ఇవ్వాలని చాలా మంది రైతులు సూచించారు. ఈ నేపథ్యంలో అధికారికంగా మార్గదర్శకాలను వారం పది రోజుల్లో విడుదల చేసే అవకాశం ఉంది.

## జూలై 4న కేబినెట్ విస్తరణ...

-మొదటిపేజీ తరువాయి

మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. మరో ఆరుగురికి మంత్రివర్గంలో అవకాశం దక్కనుంది. ఈమేరకు అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం. దీంతో మంత్రి పదవుల కోసం సీనియర్లు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తెలంగాణలో ఆరు మంత్రి పదవులతోపాటు 37 నామినేటెడ్ పదవుల భర్తీకి కూడా సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందే కొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేశారు. అయితే వీటిపై కొందరు మంత్రుల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు ఇచ్చే అవకాశం ఉంది. ఒకటి రెండు రోజుల్లో నామినేటెడ్ పదవుల ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందని తెలుస్తోంది.

ఇక ఆరు మంత్రి పదవుల్లో రెండు రెడ్డి సామాజిక వర్గానికి, రెండు బీసీలకు, ఒకటి లంబాడీలకు, మరొకటి మైనారిటీలకు ఇస్తారని తెలుస్తోంది. ఆరు పదవుల్లో హోం, విద్య, కార్మిక , మున్సిపల్ కీలకంగా ఉన్నాయి. ఇందులో హోం శాఖను నిజామాబాద్‌కు చెందిన సుదర్శన్‌రెడ్డికి ఇస్తారని సమాచారం. ఇదిలా ఉండగా మంత్రి పదవులు ఆశిస్తున్న పలువురు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఈమేరకు అధిష్టానం ఆశీస్సుల కోసం ప్రయత్నిస్తున్నారు. నలుగురూ రెడ్డి సామాజికవర్గానికి చెందినవారే కావడం గమనార్హం. ఇందులో ఇద్దరికి మంత్రి పదవులు, ఒకరికి డిప్యూటీ స్పీకర్ పదవి, మరోకరికి ప్రభుత్వ చీఫ్ విప్ పదవి వరించే అవకాశం ఉంది. మంత్రి పదవుల ఎంపికలో సామాజికవర్గాల సమీకరణే కీలకం కానుంది. రెడ్డి సామాజికవర్గం నుంచి పోటీ ఎక్కువగా ఉండగా, బీసీలు కూడా ఎక్కువగానే పదవులు ఆశిస్తున్నారు. మరోవైపు వెలమ సామాజిక వర్గం కోటా ఇప్పటికే భర్తీ కాగా, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మంత్రి పదవి ఆశిస్తున్నారు. ఆయనకు సామాజికవర్గమే అడ్డుగా మారుతోంది.

## ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది..

**హైదరాబాద్ :** తెలంగాణ సాధన అనే మహోన్నత లక్ష్యాన్ని సాధించిన.. అంతటి ఉదాత్తమైన లక్ష్యం కోసం ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది. తెలంగాణ సాధించిన ఘనత కన్నా నాకు సీఎం పదవి అనేది పెద్ద విషయం కాదు అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పునరుద్ఘటించారు. తనను కలిసేందుకు ఎర్రవెల్లి నివాసానికి వందలాదిగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. "తెలంగాణ సాధించేనాటికి మనది సమైక్యపాలనలో దిక్కు మొక్కు లేని పరిస్థితి. సాగునీరు తాగునీరు కరెంటు వంటి అనేక కీలక వసతులను కల్పించుకున్నాం. తీర్చిదిద్దుకున్నాం. పదేండ్ల అనతికాలంలోనే తెలంగాణలో అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నాం. ఇటువంటి కీలక సమయంలో వచ్చిన ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చారు. కొన్ని కొన్ని సార్లు ఇట్లాంటి తమాషాలు జరుగుతుంటాయని చరిత్రలోకి వెళితే అర్థమౌద్ది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలవిగాని హామీలను నమ్మి ప్రజలు అనూహ్యంగా మోసపోయారు. "పాలిచ్చే బర్రెను వొదిలి దున్నపోతును తెచ్చుకున్నట్టు అయింది" అని పల్లెల్లో ప్రజలు బాధపడుతున్నారు" అని కేసీఆర్ వివరించారు.

**తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో దారి తప్పింది..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన అనేక పథకాలు తమకు అందట్లేవని ప్రజలు ఆందోళన చెందుతున్నారని కేసీఆర్ అన్నారు. సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, రైతు బంధు అందట్లేవన్నారు. తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరా సరిగా లేదన్నారు. ఇవన్నీ ప్రజల మనసుల్లో రికార్డ్ అవుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి దరికి తెచ్చిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో దారి తప్పిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఎటువంటి ఆందోళన చెందవద్దని కార్యకర్తలకు కేసీఆర్ భరోసా ఇచ్చారు.

**బీఆర్ఎస్‌ను గద్దె మీద కూర్చుండ బెట్టే రోజు త్వరలోనే వస్తుంది..**

తెలంగాణ కోసం సాగిన మన 25 ఏండ్ల సుధీర్ఘ ప్రయాణం ఆగలేదు, అయిపోలేదు. నాడు ఎన్టీఆర్‌ని తిరిగి ఎట్లైతే ప్రజలు గద్దె మీద కూర్చోబెట్టారో అంతకన్నా గొప్పగా బీఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరిగి ఆదరిస్తారని.. అంతకంటే రెట్టింపు మద్దతుతో మనలను గద్దె మీద కూర్చుండ బెట్టే రోజు త్వరలోనే వస్తుందని కార్యకర్తల హర్షధ్వానాల నడుమ అధినేత ప్రకటించారు.

**బీఆర్ఎస్ పార్టీకి బుల్లెట్ల వంటి కార్యకర్తలు**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రోజు రోజుకు దిగజారుతున్నదన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నిచ్చెన మెట్లు ఎక్కేది పోయి మొదటి దశలోనే మెట్లు దిగ జారుకుంటూ వస్తున్నదని విశ్లేశించారు. పార్టీ అనేది నాయకులను సృష్టిస్తదని, నాయకులు పార్టీలోకి వచ్చి పోతుంటారని కొంతమంది నాయకులు పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి ఎటువంటి తేడా రాదని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి బుల్లెట్ల వంటి కార్యకర్తలున్నారని, వారినే నాయకులుగా తీర్చిదిద్దుకుందామని సందర్శకుల చప్పట్లు నడుమ ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ బీ ఫాం ఇచ్చి అవకాశమిస్తే ఎవరైనా సిపాయీలుగా తయారౌతారని కేసీఆర్ తెలిపారు. ప్రజల్లో చైతన్యం వచ్చి తమకు కాంగ్రెస్ ద్వారా జరిగిన మోసాన్ని గుర్తించి తిరిగి బీఆర్ఎస్‌ను ఆదరిస్తారని అప్పటిదాకా ఓపికతో ప్రజా సమస్యలపైన దృష్టి సారించాలని, పట్టుదలతో ప్రజల నడుమనే జీవించాలని కార్యకర్తలకు అధినేత పిలునిచ్చారు. గురువారం ఆర్మూర్,హుజూరాబాద్ నియోజక వర్గాలకు చెందిన నేతలు కార్యకర్తలు వందలాదిగా ఎర్రవెల్లి లోని కేసీఆర్ నివాసానికి తరలివచ్చారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కేసీఆర్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్, దుండిగల రాజేందర్, చైర్మన్లు, సర్పంచులు, తదితర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net